


# చైతన్యరథం




సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**ఎన్టీఆర్ జాతీయ అవార్డు నా అదృష్టం**
- నందమూరి బాలకృష్ణ



5

# ఇన్వెస్టర్లకు రెడ్‌కార్పెట్!





- రండి.. పరీక్షించండి.. తర్వాతే పెట్టుబడులు పెట్టండి
- మీరు ఎగదండి.. రాష్ట్ర ప్రగతికి సహకరించండి
- అమరావతి నిర్మాణంలో మీరూ భాగస్వాములు కావాలి
- 2026 జనవరికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ సిద్ధం
- మన ఉత్పత్తులతో ప్రపంచంతో పోటీపడదాం...
- సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీ ప్రమోషనే నా అజెండా
- ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్నో అవకాశాలు
- పారిశ్రామికవేత్తలు సన్నద్ధం కావాలన్న సీఎం చంద్రబాబు
- ఢిల్లీ సీఐఐ వార్షిక ప్లీనరీలో పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- సీఎం సమాధానాలపై పారిశ్రామిక వేత్తల హర్షం
- స్టాండింగ్ ఓవేషన్‌తో సత్కరించిన సీఐఐ వార్షిక ప్లీనరీ

2



సీఎం చంద్రబాబును ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ శుక్రవారం ఢిల్లీలో కలిశారు. ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా మంద కృష్ణను సీఎం అభినందించారు.

3

## హ్యాట్సాఫ్ టు ఆల్

- మహానాడును సూపర్ హిట్ చేశారు...
- అందుకు ప్రతి ఒక్కరికీ అభినందనలు
- ఆరు శాసనాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- ఎమ్మెల్యేలూ పేదల సేవలో పాల్గొనాలి
- త్వరలోనే సంక్షేమ క్యాలెండర్ ప్రకటిద్దాం
- జూన్‌లోనే తల్లికి వందనం, అన్నదాత
- పంద్రాగస్టు నుంచి ఉచిత బస్సు ప్రయాణం
- పార్టీ శ్రేణులతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

3

## జర్నలిస్టు రామకృష్ణ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

3

## రోజుముందే పింఛను పండుగ!

- అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నేడు సీఎం చంద్రబాబు పర్యటన
- చెయ్యేరులో 'పేదల సేవలో' పాల్గొననున్న ముఖ్యమంత్రి
- 12వ నెల పింఛన్లూ స్వయంగా అందచేస్తున్న చంద్రబాబు
- జూన్ 12నుంచి కొత్తగా వితంతు పింఛన్లు అందచేత
- లబ్దిదారులకు ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్ల సంక్షేమం

3

ఆర్థిక వృద్ధిని కాంక్షిస్తూ..

## ఇన్వెస్టర్లను ఆహ్వానించా

- ఎక్స్ పోస్టులో సీఎం చంద్రబాబు స్పష్టం

5

## పూర్తి పారదర్శకంగా డీఎస్సీ పరీక్షకు ఏర్పాట్లు



- అభ్యర్థుల విన్నపాలు పరిశీలించాకే నిర్ణయం
- సన్నద్ధతకు సరిపడా సమయం
- అభ్యర్థులకు ఎలాంటి నష్టం జరగకుండా పక్కాగా ప్రణాళిక
- విద్యార్థుల భవిష్యత్ కోసం వేగవంతమైన చర్యలు
- మంత్రి నారా లోకేష్ సారథ్యంలో 16,347 పోస్టుల భర్తీకి ఏర్పాట్లు

- వివరాలు 4లో..

## యువనేత ఆరు శాసనాలు.. విస్తృతంగా ప్రజల్లోకి

- టీడీపీ శ్రేణులకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు
- చంద్రబాబు అనుభవం, లోకేష్ యువశక్తితో అభివృద్ధి పథంలో రాష్ట్రం
- కడప మహానాడుకు ప్రకృతి సహకరించింది
- దేవునిగడప ఆలయం, అమీన్‌పీర్ దర్గాలో పల్లా పూజలు



4

## బుడమేరు వరద శాశ్వత నివారణకు కాంక్రీటు గోడ

- పనులు నత్తనడక సాగడంపై మంత్రి నిమ్మల ఆగ్రహం
- మూడు షిఫ్ట్‌ల్లో రాత్రింబవళ్లు పనిచేయాలని ఆదేశం
- స్వయంగా పనులు పరిశీలించిన మంత్రి

5

టెన్త్ పేపర్ల రీవాల్యుయేషన్‌పై

## వైసీపీ అనవసర రాద్ధాంతం

- సహజ ప్రక్రియపైనా బురదజల్లుడు విమర్శలు
- ఆర్‌జేయూకేటీల్లో దరఖాస్తులకు జూన్ 10 వరకు అవకాశం
- రీ వెరిఫికేషన్ విద్యార్థులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వ నిర్ణయం
- వచ్చే ఏడాది నుంచి ఓఎంఆర్ షీట్ డిజైన్‌లో మార్పులు
- తప్పిదాలను తగ్గించేందుకు చర్యలు

5




# ఇన్వెస్టర్లకు రెడ్‌కార్పెట్!

- రండి.. పరీక్షించండి.. తర్వాతే పెట్టుబడులు పెట్టండి
- మీరు ఎగదండి.. రాష్ట్ర ప్రగతికి సహకరించండి
- అమరావతి నిర్మాణంలో మీరూ భాగస్వాములు కావాలి
- 2026 జనవరికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ సిద్ధం
- మన ఉత్పత్తులతో ప్రపంచంతో పోటీపడదాం...
- సీబీఎన్ బ్రాండ్ ఇమేజ్‌తో ఏపీ ప్రమోషనే నా అజెండా
- ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎన్నో అవకాశాలు
- పారిశ్రామికవేత్తలు సన్నద్ధం కావాలన్న సీఎం చంద్రబాబు
- ఢిల్లీ సీఐఐ వార్షిక ప్లీనరీలో పారిశ్రామికవేత్తలకు ఆహ్వానం
- సీఎం సమాధానాలపై పారిశ్రామిక వేత్తల హర్షం
- స్టాండింగ్ ఓవేషన్‌తో సత్కరించిన సీఐఐ వార్షిక ప్లీనరీ




ఢిల్లీ (చైతన్య రథం): ఏపీలో పెట్టుబడులు పెట్టమంటూ ఢిల్లీ వేదికగా జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు సీఎం నారా చంద్రబాబు నాయుడు. ఆర్థికాభివృద్ధి -సుస్థిరత -ఆంధ్రప్రదేశ్ బ్లూప్రింట్ అనే అంశంపై శుక్రవారం జరిగిన సీఐఐ స్పెషల్ ప్లీనరీలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఇదే సందర్భంలో పారిశ్రామికవేత్తలు అడిగిన ప్రశ్నలకు సమాధానమిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలు.. ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు.. రూపొందించిన విధానాలను సీఎం సవివరంగా ప్రస్తావించారు. స్వర్ణాంధ్ర విజన్-2047లో పారిశ్రామిక భాగస్వామ్యాన్ని కోరుతున్నట్టు ఆయన విజ్ఞప్తి చేశారు. సదస్సులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ప్రస్తుతం సీబీఎన్ బ్రాండ్‌తో ఏపీకి పెట్టుబడులు ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నాం. క్రెడిబిలిటీ.. రాత్రికి రాత్రి రాదు. ఏపీకి రండి.. పరీక్షించండి.. తర్వాతే పెట్టుబడులు పెట్టండి. 2026 దేశంలోనే మొదటి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతిలో ఏర్పాటవుతుంది. దీన్ని పారిశ్రామికవేత్తలు వినియోగించుకోవాలి. క్వాంటం కంప్యూటింగ్ విస్తృతమవుతోంది. డ్రోన్స్, ఐఓటీ, సెన్సార్లు ఇలా వివిధ రకాల సాంకేతికతతో రియల్ టైమ్ డేటా అందుబాటులోకి వస్తోంది. ప్రస్తుతం ఈ రంగాల్లో పెట్టుబడిదారులు అవసరం. భవిష్యత్తులో ఈ రంగానికి మంచి డిమాండ్ ఉంది. దీనికి అమరావతి కేంద్రం కానుంది. టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థలు సంయుక్తంగా అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాయి. ఇప్పుడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అన్నదే మా నినాదం. బీపీసీఎల్ రిఫైనరీ రామాయపట్నం వద్ద వస్తోంది. డేటా సెంటర్, అనలటిక్స్‌తో కూడిన క్యాంపస్ విశాఖలో ఏర్పాటు చేయాలని గూగుల్‌ను ఆహ్వానించాం. పారిశ్రామికవేత్తలు ఎవరు వచ్చినా వారికి ఎర్ర తివాచీతో ఆహ్వానం పలుకుతాం. ధరఖాస్తు పెట్టినప్పటి నుంచి భూకేటాయింపు, ఇతర అనుమతులివ్వటం మా బాధ్యత. రికార్డు టైములోనే అన్ని క్లియరెన్సులు ఇస్తామని హామీ ఇస్తున్నాం. ఏపీలో ఇప్పుడు సౌర, పవన, పంప్డ్ ఎనర్జీలాంటి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి కేంద్రంగా మారుతోంది. పది లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు ఈ రంగాల్లో వస్తున్నాయి. రాయలసీమలో కొత్తగా హైటెక్ ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నాం. ఐదు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. అమరావతిలో ఫ్యూచర్ లీడర్లను తయారు చేయడం కోసం గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం." అని చంద్రబాబు పారిశ్రామికవేత్తలకు వివరించారు.

## ఏపీని ప్రమోట్ చేయడమే ఎజెండా..

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఏపీని ప్రమోట్ చేసిన విషయాలను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "దావోస్‌లాంటి చోట్లకు వెళ్తే ఓట్లు రావని కొందరు చెప్పారు. ఉమ్మడి ఏపీకి పెట్టుబడులు తేవాలనే లక్ష్యంతో ఓట్ల గురించి పట్టించుకోకుండా నేను ధైర్యం చేసి వెళ్లాను. 1995 నుంచి నిరంతరం దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతునే ఉన్నా. ప్రజా జీవితంలో ఉన్న వారు ప్రజల సంపద పెంచడానికి చూడాలి. సంపద పెరిగితేనే ప్రజలకు తిరిగి ఇవ్వగలం. సంపద సృష్టిస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేయగలం. నాడు హైదరాబాదులో సీఐఐ సహకారంతో ఓ గ్రీన్ బిల్డింగ్‌ను నిర్మించగలిగాం. సీఐఐ భాగస్వామ్యంతో పెట్టుబడుల సదస్సులు చాలాసార్లు నిర్వహించగలిగాం. హైదరాబాద్ ఇప్పుడు అగ్రస్థానంలో ఉంది. దేశంలోనే అత్యంత ఎక్కువ తలసరి ఆదాయంగా ఉన్న నగరంగా ఉంది. నేను పరిశ్రమల్ని ప్రోత్సహించే వ్యక్తిని. సీఐఐ నుంచి ఒక పరిశ్రమ- పెట్టుబడి వచ్చినా మాకు మంచిదే. 1991లో మనం ఆర్థిక సంస్కరణలు మొదలు పెట్టాం. ఆ సమయంలో తప్పనిసరిగా కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి వచ్చింది. ఈ విషయంలో అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావును కూడా నేను అభినందిస్తాను. 1990 తర్వాత సమాచార విప్లవం, ఇంటర్నెట్ విప్లవం మొదలైంది. ఏపీలో నాడు తీసుకున్న సంస్కరణల వల్ల ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా ఐటీ నిపుణుల్లో 30శాతం తెలుగువారే కనిపిస్తారు. సాంకేతికతను అందిపుచ్చుకున్న తెలుగు ప్రజలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించారు. ఇది నేను అరెస్టైన సమయంలో 80 దేశాల్లో పనిచేసే ఐటీ ఉద్యోగులు వీధుల్లోకి వచ్చారు. అప్పుడే తెలుగువారు ఇన్ని దేశాల్లో పని చేస్తున్నారని ప్రపంచానికి తెలిసింది. ఇప్పుడూ అదే పనిలో ఉన్నా. విభజిత ఆంధ్రప్రదేశ్‌ను ప్రమోట్ చేస్తున్నా. హైదరాబాదును అభివృద్ధి చేసిన నాకు.. ఇప్పుడు అమరావతి రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం వచ్చింది. ఓ గ్లోబల్ గ్రీన్ సిటిగా అమరావతిని నిర్మిస్తున్నాం. ఇందులో పరిశ్రమలు భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం. వచ్చే 22 ఏళ్లకు ఇప్పుడే ప్రణాళికలు చేస్తున్నాం. 15 శాతం వృద్ధి రేటు సాధించటమే మా లక్ష్యం. మిడిల్ ఇన్‌కమ్ గ్రూప్‌కు మాత్రమే పరిమితం కాకూడదు. తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చాలన్నదే మా విజన్. ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్లు ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించామని సీఎం చంద్రబాబు వివరించారు.

## ప్రపంచంలో అగ్రభాగాన భారత్..

ప్రపంచంలో భారత్‌ను ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రధాని మోడీ చేసిన కృషిని.. తీసుకుంటున్న చర్యలను సమావేశంలో సీఎం చంద్రబాబు వివరించారు. "భారత్‌కు చెందిన పారిశ్రామికవేత్తలే ప్రపంచం మొత్తానికి సాంకేతిక సేవలు అందిస్తారనటంలో సందేహం లేదు.

- (మిగతా వివరాలు 3లో)

### చంద్రబాబు ప్రసంగానికి
## స్టాండింగ్ ఓవేషన్


ఢిల్లీ (చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనర్గళ ప్రసంగానికి సంభ్రమాశ్చర్యాలకు గురైన సీఐఐ సదస్సు స్టాండింగ్ ఓవేషన్‌తో సత్కరించింది. 'ఆర్థికాభివృద్ధి -సుస్థిరత - ఆంధ్రప్రదేశ్ బ్లూప్రింట్' అనే అంశంపై శుక్రవారం జరిగిన సీఐఐ స్పెషల్ ప్లీనరీలో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు ఏపీకి తరలిరావాల్సిన తరుణమిదేనంటూ.. ఎందుకు తరలిరావాలి? ఏపీలోవున్న అవకాశాలేంటి? రెడ్‌కార్పెట్‌పై వెల్‌కం చెప్పడానికి సిద్ధంగావున్న ఏపీ ప్రభుత్వం.. వచ్చే పారిశ్రామికవేత్తలకు ఎలాంటి అవకాశాలు, వ్యాప్యార సదుపాయాలు, ఎలాంటి గౌరవ మర్యాదలు కల్పించనుందో చంద్రబాబు నాయుడు గుక్కతిప్పుకోకుండా అనర్గళంగా ప్రసంగించే సరికి -నిర్వాహకులు, హాజరైన పారిశ్రామికవేత్తలు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. పారిశ్రామికవేత్తలకు ఎలాంటి వ్యాపార ప్రయోజనాలు కల్పించబోతున్నారో చెప్తూనే.. రాష్ట్ర ప్రగతికి ప్రభుత్వంతో చేయికలిపి సహకరించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు మాటల్లోని నిజాయితీ.. పారిశ్రామికవేత్తలకు ఉత్సాహాన్నిచ్చింది. సీఎం చంద్రబాబు చేసిన కీలక ప్రసంగానికి.. పారిశ్రామికవేత్తలు అడిగిన వివిధ ప్రశ్నలకు చంద్రబాబు ఇచ్చిన సమాధానానికి మురిసిన సీఐఐ వార్షిక సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరూ హర్షధ్వానాలు పలుకుతూ లేచి నిలబడ్డారు. స్టాండింగ్ ఓవేషన్‌తో సీఎం చంద్రబాబును సత్కరించుకున్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు సంజీవ్ పురి తదితరులు చంద్రబాబును ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.



ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మార్పీఎస్ ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ శుక్రవారం ఢిల్లీలో కలిశారు. ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదగా పద్మశ్రీ అవార్డు అందుకున్న సందర్భంగా మంద కృష్ణను సీఎం అభినందించారు.

# హ్యాట్సాఫ్ టు ఆల్

- మహానాడును సూపర్ హిట్ చేశారు...
- అందుకు ప్రతి ఒక్కరికీ అభినందనలు
- ఆరు శాసనాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- ఎమ్మెల్యేలూ పేదల సేవలో పాల్గొనాలి
- త్వరలోనే సంక్షేమ క్యాలెండర్ ప్రకటిద్దాం
- జూన్‌లోనే తల్లికి వందనం, అన్నదాత
- పంద్రాగస్టు నుంచి ఉచిత బస్సు ప్రయాణం
- పార్టీ శ్రేణులతో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



అమరావతి (చైతన్య రథం): కడపలో మహానాడు అద్భుతంగా జరిగిందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. జిల్లా నాయకత్వమంతా కలిసి పనిచేసి విజయవంతం చేశారని చెప్పారు. ఇందుకు కృషి చేసిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. సమష్టిగాచేస్తే ఏదైనా సాధ్యమని మహానాడుతో నిరూపితమైందన్నారు. మంత్రులంతా కార్యకర్తల్లాగా పనిచేసి స్ఫూర్తినిచ్చారని పేర్కొన్నారు. "మహానాడులో ప్రవేశపెట్టిన ఆరు శాసనాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నాం. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనపై ప్రజల్లో సానుకూలత ఉంది. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో పాల్గొనాలి. ప్రతిఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ క్యాలెండర్‌ను ప్రకటిస్తాం" అని చంద్రబాబు తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి నాయకులతో శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వచ్ఛందంగా రావడం సంతోషాన్నిచ్చిందని అంటూ.. ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందన్నారు. ప్రజలకు ఏడాది పాలనలో ఏం చేశామో... రాబోయే రోజుల్లో ఏం చేస్తామో మహానాడు ద్వారా వివరించామని అంటూ.. ప్రజలతో నాయకులు మరింత మమేకమవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలన్నారు. నేను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదేనని, ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని, ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## జర్నలిస్టు రామకృష్ణ మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి(చైతన్య రథం): సీనియర్ పాత్రికేయుడు జాగర్లమూడి రామకృష్ణ మృతికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ప్రముఖ పత్రికలు, మీడియా సంస్థల్లో ఆయన సుదీర్ఘకాలం పనిచేశారన్న ముఖ్యమంత్రి, రామకృష్ణతో తనకున్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. రామకృష్ణ కుటుంబానికి చంద్రబాబు సానుభూతి ప్రకటిస్తూ.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# రోజుముందే పింఛను పండుగ!

- అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నేడు సీఎం చంద్రబాబు పర్యటన
- చెయ్యేరులో 'పేదల సేవలో' పాల్గొననున్న ముఖ్యమంత్రి
- 12వ నెల పింఛన్లూ స్వయంగా అందచేస్తున్న చంద్రబాబు
- జూన్ 12నుంచి కొత్తగా వితంతు పింఛన్లు అందచేత
- లబ్ధిదారులకు ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్ల సంక్షేమం



అమరావతి(చైతన్య రథం): ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేడు కోనసీమజిల్లాలో పర్యటించనున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరులో 'పేదల సేవలో' నిమగ్నం కానున్నారు. కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను సొమ్మును స్వయంగా అందిస్తారు. అనంతరం ప్రజావేదిక సభలో పాల్గొంటారు. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లను ప్రభుత్వం అందిస్తోంది. జూన్ పింఛన్‌కుగాను ప్రభుత్వం ఇప్పటికే 63 లక్షల మంది లబ్ధిదారులకు రూ.2,717.90 కోట్లను విడుదల చేసింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 2,35,860 మంది లబ్ధిదారులు రూ.101.16 కోట్ల పింఛను సొమ్మును అందుకోనున్నారు.

### కొత్తగా స్పౌజ్ పింఛన్లు

సాధారణంగా ఇంట్లో పింఛను తీసుకుంటున్న వ్యక్తి చనిపోయాక భార్యకు వితంతు పింఛను తీసుకోవాలంటే కొత్తగా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. అలా ఒకట్రెండు నెలలు పింఛను కోల్పోయే అవకాశం ఉంది. ఈ ఇబ్బందులు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం స్పౌజ్‌పింఛన్ల విధానాన్ని తీసుకొచ్చింది. ఈ విధానంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12వ తేదీన 71 వేల మంది వితంతులకు పింఛన్లు అందజేయనుంది.

### 3 నెలల పింఛను ఒకేసారి

గత ప్రభుత్వంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే రెండో నెల పింఛను ఇచ్చేవారు కాదు. కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించింది. ఇది లబ్ధిదారులకు చాలా ఉపయోగంగా మారింది. ఈ నెలలో 2 నెలల పింఛను కలిపి తీసుకునే లబ్ధిదారులు 1,22,975 మంది ఉండగా, 3 నెలల ఫింఛను కలిపి తీసుకునేవారు 9176 మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం రూ.111.41 కోట్లను విడుదల చేసింది.

### 12 నెలలు.. రూ.34 వేల కోట్లు

భారత దేశంలోనే అతి పెద్ద సంక్షేమ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్విఘ్నంగా నిర్వహిస్తోంది. నెలకు దాదాపు 64 లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో ఫింఛన్లు ఇస్తోంది. రూ.4 వేలనుంచి రూ.15వేల వరకు ఫింఛన్ మొత్తాలను ఇంటివద్దే తీసుకెళ్లి అందిస్తోంది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం పింఛను నిమిత్తం ఏటా రూ.34 వేలకోట్లను వెచ్చించినట్టు అవుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఫింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పేదలకు ఆర్థిక భరోసానిస్తున్నారు.

# ఇన్వెస్టర్లకు రెడ్‌కార్పెట్!

*(2వ పేజీ తరువాయి)*

మన దేశానికి ప్రధానిగా నరేంద్ర మోదీ ఉండడం అత్యంత సానుకూల అంశం. ప్రస్తుతం 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఉంది. మరికొన్నేళ్లలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంటాం. అప్పుడు మనకు పోటీయే ఉండదు. పాలనలో అత్యుత్తమమైన విధానాలు అవసరం అవుతాయి. మంచి విధానాలు ఉంటే భారత్‌ను ఎవరూ చేరుకోలేరు. చైనా, అమెరికాలాంటి దేశాలు పోటీగా ఉన్నాయి. ప్రస్తుతం ఉత్పత్తుల నాణ్యతపై మనం ప్రత్యేకంగా దృష్టి పెట్టాల్సి ఉంది. ప్రపంచస్థాయి ప్రమాణాలతో మన పరిశ్రమలు, ఐటీ ఉత్పత్తులు ఉంటేనే మనం రాణించగలం. గతంలో ఐటీని విస్తృతంగా ప్రోత్సహించాను. కేవలం బీపీఓ రంగానికే పరిమితం కాకుండా ఐటీ ఉత్పత్తులపై దృష్టిపెట్టి ప్రపంచానికి అందించాం. ప్రస్తుతం ఐటీ లేదా, ఇతర మాన్యుఫాక్చరింగ్ ఉత్పత్తుల విషయంలో ప్రపంచ శ్రేణి ప్రమాణాలను అందుకోవటంలో కొంత వెనుకపడి ఉన్నాం. దీన్ని అధిగమిస్తే మనల్ని ఎవరూ అందుకోలేరు. గతంలో ఎంట్రప్రెన్యూర్స్ అంటే ఆంధ్రాప్రెన్యూర్స్ అనే పేరుంది. ఇప్పుడు భారత్ ప్రజలంటేనే ఎంట్రప్రెన్యూర్ అనే పేరు వచ్చింది. సాంకేతికత పెరిగి వర్చువల్‌గా పనిచేసే సంస్కృతికి అలవాటు పడుతున్నాం. గంటల ప్రాతిపదికన కూడా ఆదాయం వచ్చేలా ఉపాధి అవకాశాలు పెరిగాయి. సంపద సృష్టిలో స్టార్టప్ కంపెనీలు కీలకం. దీనికి అనుగుణంగా ఏపీలో విధానాలను రూపొందిస్తున్నాం. భారత్‌కు ప్రస్తుతం అత్యుత్తమ సమయం -మోదీలాంటి మంచి దార్శనిక నేత మనకున్నారు. రోటీన్ బిజినెస్‌లు వద్దు.. థింక్ గ్లోబల్లీ, యాక్ట్ గ్లోబల్లీ, బిజినెస్ గ్లోబల్లీ అనేది మన విధానం కావాలని ఆకాంక్షిస్తున్నా అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### వివిధ ప్రశ్నలకు సమాధానమిస్తూ...

సీఐఐ వార్షిక ప్లీనరీలో ఏపీలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు.. జాతీయ స్థాయిలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఏపీలో ఏమేం చర్యలు తీసుకొంటున్నారన్న ప్రశ్నలకు సీఎం చంద్రబాబు సమాధానమిస్తూ.. "మనకు నైపుణ్యమున్న మానవ వనరుల అవసరం చాలా ఉంది. దీనికి అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు అవసరమవుతాయి. నైపుణ్యాభివృద్ధి కోసం ఏపీలోనూ కొన్ని ఉత్తమ విద్య సంస్థలు వస్తున్నాయి. బిల్ గేట్స్ ఫౌండేషన్‌తోనూ ఆరోగ్యం, వ్యవసాయంలాంటి అంశాలపై పనిచేస్తున్నాం. సాంకేతికత ఉంటేనే సరిపోదు. దాన్ని క్షేత్రస్థాయిలో అమలు పరిస్తేనే ఫలితాలు వస్తాయన్నది నా విశ్వాసం. అందుకే ఏపీలో అత్యుత్తమ విధానాలను అనుసరిస్తున్నాం. ఏపీలో ఫలితాలు వస్తే దేశమంతా దాన్ని అనుసరించవచ్చు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ లాంటి వారినుంచి ఆలోచనల్ని తీసుకుని నైపుణ్యాభివృద్ధి చేస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును ఏపీలో నిర్మిస్తున్నాం. సముద్రంలోకి వృథాగా పోయే 2 వేల టీఎంసీ నీటినుంచి 200 టీఎంసీ నీటిని సద్వినియోగం చేసుకునేలా ప్రాజెక్టు నిర్మిస్తున్నాం. ఇది పూర్తయితే.. రాష్ట్రం సస్యశ్యామలం కావడంతో పాటు.. సంపద అందరికీ అందుతుంది. వంశధార నుంచి పెన్నా వరకూ నదుల్ని అనుసంధానించాలన్నది మా ప్రయత్నం. అలాగే సర్క్యులర్ ఎకానమీ దిశగానూ ఏపీలో ప్రణాళికలు చేపడుతున్నాం. స్వచ్ఛభారత్, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల ద్వారా సుస్థిర ఆర్థిక వ్యవస్థను సాధించాలన్నది మా ప్రయత్నం. ఏపీ ఇప్పటికీ వ్యవసాయ ఆధారిత రాష్ట్రమే. జీఎస్డీపీలో 35శాతం వ్యవసాయం ద్వారానే వస్తోంది. అరకు కాఫీ ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్‌గా ఉంది. ఈ తరహా ఉత్పత్తులు ఉపాధిని, సంపదను సృష్టిస్తాయి.

రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలతోపాటు పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాలంలో స్మార్ట్ వర్క్ అనేదే కీలకం. నైపుణ్యాలు పెంచుకోవటమే సరైన విధానం. గతంలో ఐటీ విప్లవం వచ్చినప్పుడూ ఉద్యోగాలు పోతాయని అపోహ ఉండేది. పర్యాటక రంగంలో విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నాం. ఎక్కువ సంఖ్యలో హోటళ్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. వచ్చే ఐదేళ్లల్లో 50 వేల హోటల్ రూంలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ప్రతిచోటా సవాళ్లు, అవకాశాలు ఉంటాయి అందులో అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా ఏపీని.. ఏపీలోని యువతను సిద్ధం చేస్తున్నాం.

అమరావతిలో పెద్దఎత్తున వివిధ నిర్మాణాలు జరగాల్సి ఉంది. నిర్మాణ రంగంతో పని చేయటానికి మేం సిద్ధం. వయబులిటీ గ్యాప్ ఫండింగ్‌వంటి విధానాల ద్వారా అభివృద్ధి, పీ-4-జీరో పావర్టీవంటి కార్యక్రమాల ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేలా కృషి చేస్తున్నాం' అని సీఎం చందబాబు నాయుడు వివరించారు.

## పూర్తి పారదర్శకంగా

# డీఎస్సీ పరీక్షకు ఏర్పాట్లు

- అభ్యర్థుల విన్నపాలు పరిశీలించాకే నిర్ణయం
- సన్నద్ధతకు సరిపడా సమయం
- అభ్యర్థులకు ఎలాంటి నష్టం జరగకుండా పక్కాగా ప్రణాళిక
- విద్యార్థుల భవిష్యత్ కోసం వేగవంతమైన చర్యలు
- మంత్రి నారా లోకేష్ సారథ్యంలో 16,347 పోస్టుల భర్తీకి ఏర్పాట్లు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలోని లక్షలాది నిరుద్యోగ టీచర్ల కలలను సాకారం చేయడానికి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలను మెరుగుపర్చాలనే సత్సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే గత ఏడాది జూన్ 13వ తేదీన మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేశారు. ఆ మేరకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 16,347 పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అక్టోబర్‌లో టెట్ నిర్వహణ అనంతరం ఎటువంటి అవకతవకలకు తావులేకుండా పూర్తి పారదర్శక విధానంలో పకడ్బందీగా మెగా డీఎస్సీ-2025 పరీక్షలను ఈ ఏడాది జూన్ 6వ తేదీ నుంచి ఆన్‌లైన్ విధానంలో నిర్వహించడానికి ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. మెగా డీఎస్సీకి సంబంధించి అభ్యర్థులనుంచి ప్రధానంగా 5 అభ్యర్థనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. పూర్తిస్థాయి పరిశీలన చేసి అభ్యర్థులకు నష్టం జరగని విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

### 1) డీఎస్సీ పరీక్షకు సమయం - 90 రోజులు కావాలి

*ప్రభుత్వ స్పందన:* ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గత ఏడాది జూన్ 13న పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ ప్రారంభమయింది. 16,347 పోస్టులతో డీఎస్సీ నియామకాలను ప్రారంభించడానికి జి.ఓ.ఎం.ఎస్.నెం.27ను ప్రభుత్వం జారీ చేసింది. అంతకు ముందు ఏపీ టెట్‌పరీక్ష ఫిబ్రవరి 2024లో జరిగింది. ఇంకా కొత్తగా ఉత్తీర్ణులైన అభ్యర్థులకు అవకాశం కల్పించాలని, టెట్ స్కోర్‌లను మెరుగుపరచడానికి డీఎస్సీ అభ్యర్థుల అభ్యర్థనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది.

ఏపీ టెట్‌కు జూలైలో మరోమారు నోటిఫికేషన్ ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించింది. అందుకు సంబంధించి అక్టోబర్ 2024లో పరీక్షలు నిర్వహించారు. ఆ తర్వాత అభ్యర్థుల సౌలభ్యం కోసం మెగా డీఎస్సీ సిలబస్‌ను నవంబర్ 2024లో ఏపీ డీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. తద్వారా అభ్యర్థులకు ప్రిపరేషన్ కోసం ఆరు నెలల కంటే ఎక్కువ సమయం లభించినట్లయింది.

విద్యా సంవత్సరం జూన్‌లో ప్రారంభమవుతున్న నేపథ్యంలో మెగా డీఎస్సీ పరీక్షకు 90 రోజులు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఇస్తే కొత్తగా నియమితులయ్యే టీచర్లు సంవత్సరం మధ్యలో లేదా తరువాత చేరాల్సి ఉంటుంది. దీని ఫలితంగా విద్యార్థులు దాదాపు 4-5 నెలల సిలబస్ కవరేజ్ కోల్పోతారు. ఇది విద్యార్థుల ప్రాథమిక అభ్యాసం, పరీక్ష సంసిద్ధతపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీంతోపాటు నియామకాల్లో జాప్యం జరిగితే మెగా డీఎస్సీకి పోటీపడుతున్న దాదాపు 2.45లక్షల మంది అభ్యర్థులపై ప్రభావం పడే అవకాశం ఉంది.

(అందువల్ల ప్రభుత్వం డీఎస్సీ అభ్యర్థులకు ప్రిపరేషన్ కోసం తగినంత సమయం ఇవ్వలేదన్న వాదన సరికాదు.)

### 2) ఒకజిల్లాకు ఒక ప్రశ్నాపత్రం విధానాన్ని అమలుచేయాలి

*ప్రభుత్వ స్పందన:* మెగా డీఎస్సీలో 26 జిల్లాల్లో లక్షలాది మంది అభ్యర్థులు పాల్గొంటారు. సీబీటీ విధానంలో పెద్ద ఎత్తున పరీక్షలను నిర్వహించడంలో నిష్పాక్షికత, భద్రత, ప్రామాణీకరణను నిర్ధారిస్తుంది. ఇది పేపర్ లీకేజీలు, మానవ తప్పిదాలను తొలగిస్తుంది. రియల్-టైమ్ డేటా సేకరణ, మూల్యాంకనాన్ని నిర్ధారిస్తుంది.

జాతీయ స్థాయి పద్ధతులకు అనుగుణంగా లాజిస్టికల్, ఆపరేషనల్, ఫెయిర్‌నెస్-సంబంధిత అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

డీఎస్సీ-2018, స్పెషల్ డీఎస్సీ 2019లోనూ



ఇదే విధానం అమలైంది. న్యాయస్థానాలు కూడా నార్మలైజేషన్ విధానాన్ని సమర్థించాయి.

### 3) గత 7సంవత్సరాల్లో డీఎస్సీ నిర్వహించనందున ఓసీ అభ్యర్థలకు వయో పరిమితిలో సడలింపు ఇవ్వాలి.

*ప్రభుత్వ స్పందన:* గత ఏడేళ్లలో డీఎస్సీ నిర్వహించకపోవడం, వాస్తవిక అసాధారణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంది.

ప్రభుత్వం.. ఏపీ మెగా డీఎస్సీ -2025 ద్వారా ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి ఓసీ అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితిని 42 నుంచి 44 సంవత్సరాలకు సడలించింది.

రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం అదనపు వయో సడలింపులు అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ-49 సంవత్సరాలు, దివ్యాంగులకు -54 సంవత్సరాలుగా నిర్ణయించింది.

### 4) నేరుగా మెగా డీఎస్సీకి వెళ్లేందుకు టెట్ నిర్వహించలేదు.

*ప్రభుత్వ స్పందన:* దేశంలో ఉపాధ్యాయుడు కావడానికి టెట్ పరీక్షలో అర్హత సాధించడం తప్పనిసరి. ఎన్‌సీటీఈ నిబంధనల ప్రకారం టెట్ పరీక్షను కనీసం సంవత్సరానికి ఒకసారి నిర్వహించాలి.

దీని ప్రకారం ఏపీ టెట్ పరీక్ష ఫిబ్రవరి 2024లో నిర్వహించబడింది. కొత్తగా ఉత్తీర్ణులైన అభ్యర్థులకు కూడా అవకాశం కల్పించాలని, టెట్ స్కోర్‌లను మెరుగుపరచడానికి వీలుగా డీఎస్సీ అభ్యర్థుల అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం ఏపీ టెట్ కు గత ఏడాది జూలైలో నోటిఫికేషన్ జారీ చేయగా, పరీక్షలు అక్టోబర్‌లో నిర్వహించారు.

అదనంగా ఎన్‌సీటీఈ నిర్వహించిన సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటీఈటీ)లో అర్హత సాధించిన అభ్యర్థులు కూడా ఏపీ టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ)కి అర్హులుగా పరిగణించబడతారు. తాజాగా సీటీఈటీ పరీక్ష డిసెంబర్ 2024లో జరిగింది.

(కాబట్టి టెట్ పరీక్ష నిర్వహించకుండా మెగా డీఎస్సీ పరీక్ష నిర్వహించారనేది వాస్తవం కాదు.)

### 5) సమయం పొడిగింపు, టెట్ నిర్వహణ కోసం చేసిన అభ్యర్థనలను మానవతా దృక్పథంతో పరిగణించండి.

*ప్రభుత్వ స్పందన:* రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం మెగా డీఎస్సీ-2025 నోటిఫికేషన్ జారీచేసింది. అన్నిఅంశాలను పరిగణనలోకి తీసుకుని ఇప్పటికే తగినంత అవకాశాన్ని కల్పించింది. అభ్యర్థులకు 2 టెట్ అవకాశాలతోపాటు 6 నెలలకు పైగా ప్రిపరేషన్ సమయం లభించింది.)

మొదట్లో ప్రభుత్వం ఈ ఖాళీల నియామక ప్రక్రియను విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పూర్తి చేయాలని భావించింది. అయితే, ఎస్సీ వర్గీకరణ, పరిపాలనా పరమైన కారణాల వల్ల నోటిఫికేషన్ ఏప్రిల్, 2025లో జారీ చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడం, సకాలంలో నియామకాలు చేపట్టడం అత్యవసరం. ఏదైనా ఆలస్యం జరిగితే నిరంతర ఉపాధ్యాయ ఖాళీల కారణంగా విద్యార్థులు బోధనా వనరులను కోల్పోతారు.

# యువనేత ఆరు శాసనాలు.. విస్తృతంగా ప్రజల్లోకి

- టీడీపీ శ్రేణులకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా పిలుపు
- చంద్రబాబు అనుభవం, లోకేష్ యువశక్తితో అభివృద్ధి పథంలో రాష్ట్రం
- కడప మహానాడుకు ప్రకృతీ సహకరించింది
- దేవునిగడప ఆలయం, అమీన్‌పీర్ దర్గాలో పల్లా పూజలు

కడప (చైతన్యరథం): కడప మహానాడులో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ ప్రతిపాదించిన ఆరు శాసనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. కడపలో మూడు రోజుల పాటు నిర్వహించిన టీడీపీ మహానాడు అంచనాలను మించి దిగ్విజయంగా జరిగిందన్నారు. మహానాడు ముగిసిన అనంతరం కడపలోని దేవునిగడప శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించిన పల్లా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభలు విజయవంతంగా పూర్తయినందుకు దేవునికి కృతజ్ఞతలు తెలిపారు. తరువాత కడపలోని ప్రసిద్ధ అమీన్ పీర్ దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల కారణంగా దేశవ్యాప్తంగా యుద్ధ వాతావరణం నెలకొన్న తరుణంలో అసలు మహానాడు జరుగుతుందా.. లేదా అనే అనిశ్చితి పార్టీ వర్గాల్లో ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "ఆపరేషన్ సింధూర్" విజయవంతంగా ముగియడంతో, కేవలం 8 రోజుల వ్యవధిలోనే అన్ని కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు అహర్నిశలూ శ్రమించి మహానాడును విజయవంతం చేశారని పల్లా ప్రశంసించారు. ఈ నెల 27, 28, 29 తేదీలలో కడప గడ్డపై ఘనంగా జరిగిన మహానాడు పార్టీ ప్రతిష్ఠకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. మహానాడు ప్రారంభానికి ముందు కడపలో ఎండల భయం ఉంది. 26వ



తేదీన వచ్చిన భారీ వర్షాలు, గాలులు శ్రేణులను ఆందోళనకు దారితీశాయి. అయితే 27వ తేదీ నుండి 29వ తేదీ వరకు ఒక్క చినుకూ పడక, అదే సయంలో ఎండలు కూడా లేకుండా చక్కని ఆహ్లాదకర వాతావరణం నెలకొనడం దేవుడి అనుగ్రహంగా పల్లా పేర్కొన్నారు.

పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు గత 30 సంవత్సరాలుగా పార్టీని తన భుజస్కంధాలపై మోస్తూ సమర్థవంతంగా నడిపిస్తున్నారు. కడప మహానాడు మహాసభల్లో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రవేశపెట్టిన ఆరు రాజకీయ శాసనాలు పార్టీ భవిష్యత్తుకు స్పష్టమైన మార్గదర్శకంగా నిలుస్తాయి.

లోకేష్ ప్రవేశపెట్టిన ఆరు శాసనాలు: 1. తెలుగు జాతి విశ్వఖ్యాతి 2. యువగళం -యువత సాధికారత 3. అన్నదాతకు అండగా - రైతుల బలోపేతం 4. స్త్రీశక్తి - మహిళలకు సముచిత స్థానం 5. పేదల సేవలో- బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి 6. కార్యకర్తే అధినేత - పార్టీ కార్యకర్తలకి గౌరవం, అండ. ఈ శాసనాలను కేవలం సభా వేదికలకే పరిమితం చేయకుండా, గ్రామ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపైనా ఉందని పల్లా ఉద్బోధించారు. అధినేత చంద్రబాబు అనుభవం, యువనేత నారా లోకేష్ సంకల్పంతో, రాష్ట్రాన్ని ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పథంలో నడిపిస్తామని పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటించారు.

## ఆర్థిక వృద్ధిని కాంక్షిస్తూ..

# ఇన్వెస్టర్లను ఆహ్వానించా

### ఎక్స్ పోస్టులో సీఎం చంద్రబాబు నాయుడు

ఢిల్లీ(చైతన్యరథం): ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణాన్ని పారిశ్రామికవేత్తలకు వివరించానని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈమేరకు ఎక్స్‌వేదికగా పోస్టు పెడుతూ.. 'శుక్రవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక బిజినెస్ సమ్మిట్ – 2025లో ప్రసంగించాను. రాష్ట్రంలో ఆర్థికవృద్ధి, స్థిరమైన అభివృద్ధి సాధనకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలక చర్యలను భారత పరిశ్రమల సమాఖ్య వార్షిక సమ్మిట్‌లో వివరించాను. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను ప్రోత్సహించడం, పర్యాటకానికి సంబంధించిన పరిశ్రమలను పెంచడం, కీలక మౌలిక సదుపాయాల కల్పన, రాష్ట్రంలో అవసరమైన విద్యా సంస్కరణల అమలుతోపాటు, యువత ఉద్యోగ సృష్టికర్తలుగా ఉండాలని కోరుకునే పర్యావరణ వ్యవస్థను రూపొందిస్తున్నామని వివరించాను. మేధో వలసను ఆపగల, అభివృద్ధి చెందడానికి సాటిలేని అవకాశాలతో భారతదేశ ప్రతిభను పెంపొందించగల భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రాష్ట్రాన్ని నిర్మిస్తున్నామని చెప్పాను. 2047నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉండనుందని, స్వర్ణాంధ్ర విజన్–2047లో పాల్గొనమని పారిశ్రా మికవేత్తలను ఆహ్వానించాను. ఆవిష్కరణలను ప్రోత్సహించి, సమ్మిళిత వృద్ధి సాధనకు సహకరించాలనీ విజ్ఞప్తి చేశాను. ఏపీకి పెట్టుబడులు తెచ్చేందుకు మద్దతు కోరుతూ పారిశ్రామికవేత్తలను రాష్ట్రానికి స్వాగతించాను. పారిశ్రామిక వేత్తల సహకారంతో దేశానికి సంపద సృష్టించే హబ్‌గా ఏపీని తీర్చిదిద్దాల న్నది ఆకాంక్ష' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## బాలయ్యకు అవార్డు

# ఆనందదాయకం

### - మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): తెలంగాణ ప్రభుత్వం నందమూరి బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు ప్రకటించడం పట్ల రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. సినీ నటుడు, సహచర శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు తెలియజేశారు. లెజెండరీ, ఎన్టీఆర్ వారసత్వాన్ని నిలబెడుతూ సినిమా, రాజకీయరంగాల్లో బాలకృష్ణ అద్భుతంగా రాణించడం తనకెంతో ఆనందంగా ఉందని కొనియాడారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పూర్తిచేసుకున్న తరుణంలో తెలంగాణ ప్రభుత్వం బాలకృష్ణకు అవార్డు ప్రకటించడం గొప్ప విషయం. ప్రపంచం నలుమూలలా ఉన్న తెలుగు ప్రజల దీవెనలు, భగవంతుడి ఆశీస్సులు బాలయ్యబాబుపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

### - రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

ముమ్మిడివరం/కాట్రేనికోన (చైతన్యరథం): ఈనెల 31న శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గ పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేసినట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం మంత్రి సుభాష్, ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీ ప్రసాద్, ఇతర జిల్లా అధికారులు, ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, ముఖ్యమంత్రి పర్యటనల కన్వీనర్ పెందుర్తి వెంకటేష్, పోలీస్ అధికారులతో కూడిన బృందం హెలిపాడ్, ప్రజావేదిక, చెరువు పూడికతీత పనులు, పార్టీ క్యాడర్‌తో సీఎం చంద్రబాబు సమావేశం జరిగే ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై విధులు, బాధ్యతలు కేటాయించిన అధికారులకు పలు జాగ్రత్తలు తీసుకుని, అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో ప్రజా వేదిక కార్యక్రమం, బంగారు కుటుంబాల దత్తత, సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ, ఇతర కార్యక్రమాలు విజయవంతంగా చేయాలని సూచించారు. మంత్రి సుభాష్ వెంట పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, రెవిన్యూ, సర్వశిక్ష అభియాన్, ఏపీ ట్రాన్స్‌కో, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు ఉన్నారు.



# బుడమేరు వరద శాశ్వత నివారణకు సీసీ వాల్

- పనులు నత్తనడక సాగడంపై మంత్రి నిమ్మల ఆగ్రహం
- మూడు షిఫ్ట్‌ల్లో రాత్రింబవళ్లు పనిచేయాలని ఆదేశం
- స్వయంగా పనులు పరిశీలించిన మంత్రి




విజయవాడ (చైతన్యరథం): గతంలో బుడమేరు వరదకు పడిన మూడు గండ్లను కలుపుతూ నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు నత్తనడకన సాగడంపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే మూడు సార్లు స్వయంగా వచ్చి క్షేత్రస్థాయిలో పనులు పరిశీలించి, సీజన్ మొదలయ్యే నాటికి పనులు పూర్తిచేయాలని ఆదేశించినా పనులు నెమ్మదించడంతో నిర్మాణ ఏజెన్సీకి నోటీసులు జారీచేయాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం జలవనరులశాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహామూర్తి, సిఈ సుగుణాకరరావులతో కలసి పనులు జరుగుతున్న ప్రాంతాన్ని మంత్రి నిమ్మల పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది వచ్చిన బుడమేరు వరదల వల్ల విజయవాడ తీవ్రముంపునకు గురైందని, ఆ గండ్లను పూడ్చడానికి గట్లపైనే ఉండి రాత్రింబవళ్ళు పనిచేశామని, స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం పది రోజులు బస్సులోనే ఉండి పర్యవేక్షించారని గుర్తు చేశారు. గతంలో కూడా పులివాగుకు వరదలు వచ్చిన సమయంలో ఇదే ప్రాంతంలో పలుమార్లు గండ్లుపడ్డాయని అధికారులు, స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం గతంలో పడిన మూడు గండ్లను కలుపుతూ శాశ్వతప్రాతిపదికన సీసీ వాల్ నిర్మాణం కోసం 23కోట్ల రూపాయల అగ్రిమెంట్ వాల్యూతో టెండర్లు కూడా పిలిచి పనులు కూడా చేపట్టామని స్పష్టం చేశారు. ఐతే పనులు నెమ్మదిగా సాగుతుండటం, సరిపడినంత మెషినరీ, సిబ్బంది లేకపోవడంతో ఏజెన్సీ, అధికారులపై మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఉండేలా పనులు పూర్తి చేయడానికి వీలుగా సరిపడినంత మెషినరీ, సిబ్బందిని సమకూర్చుకుని మూడు షిఫ్టల్లో, రాత్రి పగలు, పనులు చేయాలని ఆదేశించారు. వర్క్ షెడ్యూల్‌ను రోజువారీ వేసుకుని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని సమీక్షిస్తూ యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

# ఎన్టీఆర్ జాతీయ అవార్డు నా అదృష్టం

### - నందమూరి బాలకృష్ణ



అమరావతి (చైతన్యరథం): గద్దర్ సినీ పురస్కారాల్లో భాగంగా తనకు ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు ప్రకటించడంపై హిందూపూర్ ఎమ్మెల్యే, అగ్ర నటుడు నందమూరి బాలకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఎంతో ప్రత్యేకమైన ఈ సమయంలో ఇలాంటి పురస్కారానికి తాను ఎంపిక కావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పూర్తి చేసుకున్న అద్భుతమైన ఘడియలు ఒకవైపు..ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 సంవత్సరాల అమృతోత్సవాలు జరుగుతోన్న శుభ ఘడియలు మరోవైపు.. నటుడిగా నేను 50 ఏళ్ల స్వర్ణోత్సవం పూర్తి చేసుకున్న శుభ సందర్భం ఇంకొకవైపు.. కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పద్మభూషణ్‌తో సత్కరించిన ఇలాంటి తరుణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' ప్రకటించడం నా అదృష్టం. దీనిని దైవ నిర్ణయంగా, నా తండ్రి ఆశీర్వాదంగా భావిస్తున్నా. ఇలాంటి ప్రతిష్ఠాత్మకమైన పురస్కారానికి నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జ్యూరీ సభ్యులకు కృతజ్ఞతలు. ప్రపంచం నలుమూలలా ఉన్న తెలుగు ప్రజల దీవెనలు, భగవంతుడి ఆశీస్సులు నాకు ఎల్లవేళలా ఇలాగే ఉండాలని కోరుకుంటున్నానని బాలయ్య తెలిపారు.

## టెన్త్ పేపర్ల రీవాల్యుయేషన్‌పై

# వైసీపీ అనవసర రాద్ధాంతం

- సహజ ప్రక్రియపైనా బురదజల్లుడు విమర్శలు
- ఆర్‌జేయూకేటీల్లో దరఖాస్తులకు జూన్ 10 వరకు అవకాశం
- రీ వెరిఫికేషన్ విద్యార్థులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వ నిర్ణయం
- వచ్చే ఏడాది నుంచి ఓఎంఆర్ షీట్ డిజైన్‌లో మార్పులు
- తప్పిదాలను తగ్గించేందుకు చర్యలు

అమరావతి (చైతన్యరథం): పదోతరగతి పరీక్షల రీవాల్యుయేషన్‌కు సంబంధించి ప్రభుత్వంపై వైసీపీ అనవసరమైన ఆరోపణలు చేస్తూ బురదజల్లుతోంది. ఇందుకు సంబంధించి వాస్తవాలను ప్రభుత్వం ప్రజల ముందు ఉంచుతోంది. టెన్త్ ఫలితాలు విడుదలయ్యాక కొన్ని పేపర్లలో తమకు అన్యాయం జరిగిందని విద్యార్థులు భావించినపుడు రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు కోరడం ఎప్పటినుంచో సహజంగా జరిగే ప్రక్రియ. గత నాలుగేళ్లలో రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్ కోరిన విద్యార్థులు, ఆయా పేపర్లలో జరిగిన మార్పులను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతోంది.

రీకౌంటింగ్/రీవెరిఫికేషన్ కోసం 2022లో 41,694 దరఖాస్తులు రాగా, అందులో 8,235 స్క్రిప్టులు (20శాతం), 2023లో 61,887 దరఖాస్తులు రాగా, అందులో 10,987 స్క్రిప్టులు (18శాతం), 2024లో 55,930 దరఖాస్తులు రాగా, 9,231 స్క్రిప్టులు (17శాతం), 2025లో 66,363 దరఖాస్తులు రాగా, 11,175 స్క్రిప్టులు (18శాతం) సంబంధించి మార్కుల్లో తేడాలు రాగా, వాటిని సరిచేశారు.

ఈ ఏడాది ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలకు 6,14,459మంది విద్యార్థులు హాజరుకాగా, 34,709మంది విద్యార్థులు 66,363 పేపర్ల రీకౌంటింగ్/రీ వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. 10,159 మంది విద్యార్థులకు సంబంధించి 11,175 స్క్రిప్టుల్లో మార్కుల తేడాలను గమనించి సరిచేశారు.

అందులో 24,550 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న 55,188 (83.16 శాతం) పేపర్లలో ఎటువంటి మార్పులు లేవు. 8,863 స్క్రిప్టుల్లో (13.36 శాతం) కేవలం 1నుంచి 5 మార్కుల వ్యత్యాసం కన్పించగా, 1506 స్క్రిప్టుల్లో (2.27 శాతం) 6నుంచి 10మార్కుల వ్యత్యాసం కన్పించింది. 343 స్క్రిప్టుల్లో (0.52శాతం) 11నుంచి 15మార్కులు, 163 స్క్రిప్టుల్లో (0.25 శాతం) 16నుంచి 20 మార్కుల వ్యత్యాసాన్ని, 300 స్క్రిప్టుల్లో 20 మార్కులకు పైబడి మార్కుల తేడాను గుర్తించి సరిచేశారు. ఈ ఏడాది మొత్తం మూల్యాంకనం జరిగిన 45,96,527 స్క్రిప్టుల్లో వ్యత్యాసం గుర్తించింది 0.0006 శాతం స్క్రిప్టుల్లో మాత్రమే.

పదోతరగతి విద్యార్థుల మార్కుల్లో వ్యత్యాసానికి సంబంధించి బాధ్యులను చేస్తూ రెండు దశాబ్దాల్లో తొలిసారిగా 5గురు ఎవాల్యుయేటర్స్‌ను సస్పెండ్ చేశారు. రీకౌంటింగ్/రీ వెరిఫికేషన్‌కు వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించి, తప్పులున్న వాటిని సరిచేసి జూన్ 1, 2025కల్లా డిస్పోజ్ చేసేలా చర్యలు తీసుకున్నారు. ఆర్‌జేయూకేటీల్లో దరఖాస్తులకు 2025, మే 20 చివరి తేదీ కాగా, రీ వెరిఫికేషన్ అభ్యర్థులకు అన్యాయం జరగకుండా జూన్ 5 నుంచి జూన్ 10వ తేదీ వరకు స్పెషల్ రీ అప్లికేషన్ విండో తెరచి ఉంచాలని ప్రభుత్వం ఆదేశించింది. వచ్చే ఏడాది నుంచి తప్పిదాలను సాధ్యమైనంత తగ్గించేందుకు ఓఎంఆర్ షీటు డిజైన్‌లో మార్పులు తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# భవిష్యత్ తరాలకి డిజిటల్ విద్యను అందించడమే లక్ష్యం

- పురపాలక మంత్రి నారాయణ
- నెల్లూరు వీఆర్సీ పాఠశాలలో ఆధునీకరణ పనుల పరిశీలన



నెల్లూరు (చైతన్యరథం): భవిష్యత్ తరాలకి డిజిటల్ విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పురపాలక, పట్టభాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. యుద్ధ ప్రాతిపదికన సాగుతున్న నెల్లూరు వీఆర్సీ హైస్కూల్ ఆధునీకరణ పనులను మంత్రి నారాయణ శుక్రవారం పరిశీలించారు. భవిష్యత్ తరాల విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలనే సంకల్పంతో రూ.15 కోట్ల వ్యయంతో సిద్ధమవుతున్న సరస్వతీ నిలయాన్ని మంత్రి క్షుణ్ణంగా పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలలో ఎక్కడ రాజీలేకుండా పనులు చేస్తున్న ఎన్సీసీ కంపెనీ ప్రతినిధులను ఆయన అభినందించారు. ప్లే గ్రౌండ్ లో ఏర్పాటు చేసే స్పోర్ట్స్ కోర్టుల డిజైన్‌లను పరిశీలించిన మంత్రి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నెల్లూరు నగర నడిబొడ్డులో ఉన్న వీఆర్సీలో చదివిన చాలా మంది నేడు ఉన్నతస్థాయిలో ఉన్నారని గుర్తు చేశారు. ఎందరో ప్రజాసేవకులను ఈ కళాశాల సమాజానికి అందించిందన్నారు. 2014లో తాను.. తన సిబ్బందితో కలిసి 300 మందికి ఐఐటీ కోచింగ్ ఇక్కడే ఇప్పించానని గుర్తు చేసుకున్నారు. అయితే అలాంటి వీఆర్సీ స్కూల్ ను అవగాహన రాహిత్యంతో గత ప్రభుత్వం మూసేసిందని విచారం వ్యక్తం చేశారు. గత పాలకులకి పరిపాలనలో పరిపక్వత లేదని ఎద్దేవా చేశారు. అసమర్థ పాలనతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అధోగతి పాలు చేసారని మంత్రి నారాయణ మండిపడ్డారు. పది లక్షల కోట్ల రూపాయల అప్పును ప్రజలనెత్తిన గత ప్రభుత్వం వేసిందన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర పరిస్థితులకు అనుగుణంగా సుపరిపాలన వైపు ముందుకు దూసుకెళుతున్నామని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రంలో 20 లక్షలమందికి ఉద్యోగాలు కల్పించాలని యువనేత లోకేష్ సంకల్పించారని తెలిపారు. ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు పరిశ్రమలను ఆహ్వానిస్తున్నామని మంత్రి పిలుపునిచ్చారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీని ఎంఎస్ఈగా మార్చి 25 వేల మందికి ఉపాధి కల్పించబోతున్నామని వెల్లడించారు. అదేవిధంగా వీఆర్ హైస్కూల్ పునః ప్రారంభానికి మంత్రి లోకేష్ అనుమతి ఇచ్చారని తెలియజేశారు. భారతదేశంలోనే నంబర్ వన్ స్కూల్‌గా తీర్చిదిద్దబోతున్నామని మంత్రి నారాయణ చెప్పారు. వెయ్యి మంది నిరుపేద విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ క్రమంలో ఇప్పటికే 760 మంది పేద విద్యార్థులను గుర్తించామన్నారు. వీఆర్సీలో చదివే విద్యార్థుల్లో కొన్ని కుటుంబాలను నా కుమార్తెలు, అల్లుళ్ళు దత్తత తీసుకొంటున్నారని వెల్లడించారు. పీ4 కింద మరికొందరిని దత్తతకు ఆహ్వానిస్తామన్నారు. డీఎస్ఆర్ కంపెనీ అధినేత సుధాకర్ రెడ్డి గుంటబడిని దత్తత తీసుకోవడం సంతోషదాయకమన్నారు. వీఆర్సీకి దీటుగా గుంటబడిని తయారు చేస్తామని మంత్రి వెల్లడించారు. నెల్లూరు సిటీలో ఉన్న 54 ప్రభుత్వ పాఠశాలాలను కూడా మోడల్ స్కూల్స్ గా తయారు చేస్తామని తెలియజేశారు. తద్వారా రానున్న కాలంలో విద్యాప్రమాణాలు మరింత మెరుగు పరుస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

అనంతరం నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా లేని విదంగా వీఆర్‌సీ స్కూల్‌ను మంత్రి నారాయణ అభివృద్ధి చేస్తున్నారన్నారు. నిరుపేద విద్యార్థుల కోసం మంత్రి నారాయణ చేస్తున్న కృషి అనిర్వచనీయం అన్నారు. మూడు పూటలా ఆహారంతో పాటు వారికి రవాణా సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. మంత్రి నారాయణ ఆలోచనతో వేల మంది పేద విద్యార్థుల తల రాతలు మారబోతున్నాయని చెప్పారు. మంత్రి కుమార్తె షరణికి స్కూల్ పూర్తి బాధ్యతలను అప్పగించడం అభివృద్ధిని స్వాగతించడమేనని రూప్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్ తో పాటు కమిషనర్ నందన్, 45వ డివిజన్ ప్రెసిడెంట్ సుజన్, 44వ డివిజన్ ప్రెసిడెంట్ ఏడుకొండలు, 45 వైస్ ప్రెసిడెంట్ చిరంజీవి, బూత్ కన్వీనర్ కార్తీక్, టిడిపి ముఖ్య నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# కడప మహానాడు సూపర్ సక్సెస్

జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఆనందం - కడపపై జగన్‌కు భ్రమలు తొలగిపోయాయని ఎద్దేవా



కడప (చైతన్యరథం): చరిత్రలో నిలిచిపోయేలా కడపలో నిర్వహించిన టీడీపీ మహానాడు సూపర్ సక్సెస్ అయ్యిందని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఆనందం వ్యక్తంచేశారు. మహానాడు విజయవంతానికి కృషి చేసిన టీడీపీ ఉమ్మడి కడప జిల్లా నాయకులకు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. కడప మహానాడు విజయంతం కావడంతో, నగరంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర టీడీపీ నాయకులతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. కడప మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ఆమె పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేశారు. చరిత్రలో నిలిచిపోయేలా కడప గడపలో టీడీపీ మహానాడు సూపర్ సక్సెస్ అయ్యిందన్నారు. ఉమ్మడి కడప జిల్లా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా, సమన్వయంగా మహానాడును దిగ్విజయంగా నిర్వహించారు. మహానాడు నిర్వహణకు నియమించిన 13 కమిటీ సభ్యులు కూడా ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు. మహానాడు విజయవంతమవ్వడంలో తాను కూడా భాగస్వామ్యం కావడం అదృష్టమన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసింది... చేస్తున్నది కూడా సీఎం చంద్రబాబునాయుడేనన్నారు. రాయలసీమ అభివృద్ధిపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక విజన్ ఉందన్నారు. రాయలసీమలో 2019 వరకూ టీడీపీ హయాంలో రూ.13 వేల కోట్లను నీటిపారుదల ప్రాజెక్టులకు ఖర్చు చేశామన్నారు.

**కడప గడ్డ టీడీపీకి అడ్డా...**

రాయలసీమ అభివృద్ధి టీడీపీతోనేనని, రక్తం పారేచోట అభివృద్ధి బాటలు వేయిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. టీడీపీ మహానాడు విజయంతం కావడంతో కొన్ని దుష్టశక్తులు కుమిలిపోతున్నాయన్నారు. కడప తమ గడ్డ అని నిన్నటి వరకు బీరాలు పలికిన కొందరికి మహానాడుతో భ్రమలు తొలిగిపోయాయయన్నారు. టీడీపీకి కడప గడ్డ అడ్డా అని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప కానుక యోగా

- యోగాంధ్ర కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- విజయనగరంలోని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో యోగాంధ్ర
- రామధనుస్సు ఆకృతిలో 1500 మంది యోగాసనాల ప్రదర్శన



విజయనగరం (చైతన్యరథం): పర్యాటక ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా విజయనగరం జిల్లాలోని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో శుక్రవారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ క్షేత్రంలో కొలువుదీరిన రామనారాయణుని పాదాల చెంత రామధనుస్సు ఆకృతిలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్ సహా సుమారు 1500 మంది ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, పరిసర గ్రామాల ప్రజలు భక్తి ప్రపత్తులతో యోగాసనాలు వేశారు. ఉదయాన్నే ఏడు గంటలకు పెద్ద ఎత్తున ప్రజలు, యోగ పట్ల ఆసక్తి గల వారంతా తెల్లని దుస్తులు ధరించి యోగాంధ్ర కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని యోగాసనాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారితో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగా గురువులు డా.ఆరిశెట్టి ఇందుమతి, ఆరి సుందరశివరావు సుమారు 45 నిముషాల పాటు పలు యోగాసనాలు వేయించారు. యోగాసనాల ప్రదర్శన అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ రామనారాయణ దర్శనాన్ని కల్పించడంతోపాటు తీర్థ ప్రసాదాలను ఎన్.సి.ఎస్.ట్రస్టు ఆధ్వర్యంలో అందజేశారు. తొలుత యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా మన పూర్వీకులు మనకు అందించిన గొప్ప ఆస్తి అని పేర్కొంటూ దీనిని సాధన చేయడం ద్వారా మన శరీరాన్ని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చునన్నారు. ప్రపంచానికి భారత్ అందించిన గొప్ప కానుక యోగా అన్నారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ విశాఖ వస్తున్నారని, ఆ రోజున రాష్ట్రమంతటా ప్రతి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెలరోజుల యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నాలుగు పర్యాటక ప్రదేశాల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నామని మొదటగా రామనారాయణంలో యోగాసనాల ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. జూన్ నెలలో చింతపల్లి బీచ్, రామతీర్థం, తాటిపూడి రిజర్వాయరు తదితర ప్రదేశాల్లోనూ యోగాంధ్రలో భాగంగా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. జూన్ 10వ తేదీన జిల్లాకు చెందిన 5 వేల మంది ఉపాధి పథకం వేతనదారులతో యోగాసనాలు ప్రదర్శించే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

పాఠశాలలు ప్రారంభించేనాటికి..

## సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి

- పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దు
- అధికారులకు మంత్రి డోలా ఆదేశం



తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం): పాఠశాలలు ప్రారంభించేనాటికి ఎస్సీ సంక్షేమ వసతి గృహాల మరమ్మతులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి ఆదేశించారు. శుక్రవారం ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రకాశం జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎక్కడా పెండింగ్ లేకుండా అన్ని వసతి గృహాల్లో పనులు పూర్తి చేయాలన్నారు. పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దన్నారు. ఒంగోలు, యర్రగొండపాలెంలో నూతన వసతి గృహాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

## కడప మహానాడుతో వైసీపీ పునాదులు కదిలాయి

- జనసంద్రాన్ని చూసి జగన్ గుండెల్లో రైళ్లు
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): కడపలో జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు హాజరైన జన సంద్రాన్ని చూసి జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. కడపలో వైసీపీ పునాదులు కదిలిపోయేలా మహానాడు సూపర్ సక్సెస్ అయిందన్నారు. ఆమరావతిలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ రాజకీయ కోటలను పిండి చేసిన ఘనత నారా లోకేష్ యువగళం పాదయాత్రకే దక్కిందని ఆయన కొనియాడారు. యువగళం పాదయాత్ర తెలుగు జాతికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. మహానాడులో టీడీపీ మూల సూత్రాలను విడనాడకుండా 6 శాసనాలను యువనేత లోకేష్ ప్రవేశపెట్టారని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని రమేష్ అన్నారు. ఆరు శాసనాలు ఒపార్టీకి, ప్రభుత్వానికి దిక్సూచిగా నిలుస్తాయని కొనియాడారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వ పటిమ అనుభవం, నారా లోకేష్ యువ నాయకత్వం కలిసి పార్టీని నూతన శక్తితో ముందుకు తీసుకువెళతాయని రమేష్ ధీమా వ్యక్తం చేశారు.

# మైనింగ్ రంగం అభివృద్ధితో దేశప్రగతికి తోడ్పాటు

- ఏపీలో పుష్కలంగా ప్రకృతి వనరులు
- దేశ భవిష్యత్తును మార్చేలా మైనింగ్‌లో మార్పులు
- ఆర్థిక పురోగతి, పారిశ్రామిక ప్రగతికి ప్రభుత్వం సహకరిస్తుంది
- విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రాధాన్యం
- మైనింగ్‌పై సదస్సులో మంత్రి కొల్లు రవీంద్ర




అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర, దేశ భవిష్యత్తును మార్చగల సత్తా మైనింగ్ రంగానికి మాత్రమే ఉందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడలోని నోవోటెల్‌లో శుక్రవారం నిర్వహించిన Unearthing Mineral Potential of AP : Exploration to Auction - A Strategic Vison సదస్సులో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని మేజర్ మినరల్స్ వెలికితీత కోసం ప్రత్యేకమైన సదస్సు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రఖ్యాత సంస్థలు, నిపుణల్ని కలుపుకుని రాష్ట్ర, దేశ మైనింగ్ రంగ భవిష్యత్తును మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్రంలో లైమ్ స్టోన్, మాంగనీస్, ఐరన్ ఓర్, బంగారం, క్వార్జ్, ఫెల్స్పలర్ లాంటి మేజర్ మినరల్స్ నిల్వలు అపారంగా ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా దేశ పారిశ్రామికరంగ ముఖ చిత్రాన్ని మార్చగలమని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న వనరుల్ని దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి వినియోగించుకోవాలి. మైనింగ్ రంగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాన్ని.. GSI, IBM, వీజుజూ ప్రతినిధులతో ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉంది. 2015 నుండి సుమారు 29 మేజర్ మినరల్స్, ఈ ఆర్థిక సంవత్సరంలో నాలుగు మేజర్ మినరల్స్‌కు వేలం నిర్వహించాం. మరో 70 మేజర్ మినరల్స్ వేలం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. కేంద్ర మైనింగ్ రంగం నిర్దేశించిన, SMRI(State mining readiness index) ప్రతిపాదించిన మూడు కేటగిరీలలో ఆంధ్రప్రదేశ్ A కేటగిరీలో నిలిచింది. ఒడిశా, ఛత్తీస్ గఢ్, కర్నాటక, మధ్యప్రదేశ్, గుజరాత్ లాంటి రాష్ట్రాలతో పోటీపడి ఈ స్థానం సాధించామని మంత్రి రవీంద్ర తెలిపారు.

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో చూపించిన శ్రద్ధ కారణంగానే ఇంతటి గొప్ప స్థానంలో నిలిచాం. రాష్ట్ర మైనింగ్ రంగంలో మనం అందుకోవాల్సిన మైలు రాళ్లు ఇంకా చాలా ఉన్నాయి. ప్రస్తుతానికి కేవలం 0.2 శాతం మాత్రమే జియోలాజికల్ మేపింగ్ ద్వారా గుర్తించాం. ఈ సమావేశం ద్వారా జాతీయ, ప్రైవేట్ మైనింగ్ ఏజెన్సీలకు మంచి అవకాశం కల్పిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ మైనింగ్ రంగంలో ఉన్న అవకాశాలను వెలికితీయడంతో భవిష్యత్తులో పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటు అందించండి. ఈ సమావేశం ద్వారా నోటిఫైడ్ ప్రైవేట్ ఎక్స్‌ప్లోరింగ్ ఏజెన్సీలకు స్వాగతం పలుకుతున్నాం. రాష్ట్రంలో అద్భుతమైన అవకాశాలున్నాయి. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుచేసి, ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వ పరంగా కూడా పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఫాస్ట్‌ట్రాక్ క్లియరెన్స్, ఇన్వెస్టర్ సపోర్ట్ ద్వారా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ఈ సమావేశం ద్వారా ఆహ్వానం పలుకుతున్నాం. ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానం ద్వారా మాత్రమే మెరుగైన అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం బలంగా నమ్ముతోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

**అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి**

వైసీపీ ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్ర మైనింగ్ రంగాన్ని విధ్వంసం చేశారు. ఫలితంగా రాష్ట్రం ఆదాయం కోల్పోయింది. వ్యవస్థల్లోని లోపాలను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం. దేశంలో ఏపీ మైనింగ్ రంగాన్ని అగ్రస్థానంలో నిలపాలని ప్రయత్నిస్తున్నాం. అందుకోసం పారదర్శకంగా వ్యవస్థలు పని చేయాలని భావిస్తున్నాం. అందులో భాగంగానే ఉచిత ఇసుక పాలసీని తీసుకొచ్చి ప్రజలకు ఉచితంగా ఇసుక అందిస్తున్నాం. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఇసుక అంటే బ్రహ్మపదార్థంగా మార్చారు. నాలుగు మేజర్ మినరల్స్‌కు వేలం నిర్వహించడం ద్వారా ఆదాయం పెంచుతున్నాం. సుదీర్ఘమైన సముద్ర తీరం అందుబాటులో ఉంది. అందులో విలువైన ఖనిజాలున్నాయి. వాటితో విలువ ఆధారిత పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉద్యోగ, ఉపాధికి ప్రాధాన్యం ఇవ్వాలి. పెట్టుబడులతో వచ్చే వారు మన ఖనిజ సంపదపై ఆసక్తిగా ఉన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పాటుగా పారిశ్రామికవేత్తలు కూడా కలిసి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కార్యక్రమంలో మైన్స్ సెక్రటరీ ప్రవీణ్ కుమార్ జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ సత్యన్నారాయణ మహాపాత్రో, MECL డైరెక్టర్ పంకజ్ పాండే, ఐబీఎం కంప్ట్రోలర్ ఆఫ్ మైన్స్ శైలేంద్రకుమార్, రఘుపతి పెద్దిరెడ్డి సహా పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌జీ మహిళల్లో అర్హులకు సకాలంలో రుణాలు ఇవ్వాలి

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్**



అమరావతి (చైతన్యరథం): స్వయం సహాయక సంఘాలకు డిజిటల్ వార్షిక రుణ ప్రణాళిక ద్వారా నమోదు చేసుకున్న విధంగా అవసరమైన రుణాలను అవసరమైన సమయంలో కావలసిన వారికి ఇవ్వాలని. రుణాలు మంజూరు చేసేటప్పుడు ఆ సంఘానికి ఉన్న గుర్తింపు, అర్హతకు తగిన విధంగా రుణాలు ఇవ్వాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వార్షిక రుణ ప్రణాళిక, మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణాల మంజూరుపై సెర్ప్ కార్యాలయంలో సీఈఓ వాకాటి కరుణ అధ్యక్షతన బ్యాంకర్లతో సమావేశం జరిగింది. సమావేశంలో వర్చువల్‌గా పాల్గొన్న ముఖ్యఅతిధి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల రుణమొత్తం రెండు లక్షలు దాటినట్లైతే వారికి అవసరమైన రుణాలు ముద్ర, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ లేదా ఇతర స్కీమ్ ల ద్వారా పొందే విధంగా బ్యాంక్ మేనేజర్లు సభ్యులకు సహకరించాలని కోరారు. మహిళల ఆద్వర్యంలో రుణాలు తీసుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న వారికి రెండు శాతం ఇంటర్ సబ్‌వెన్షన్ కూడా వర్తిస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మహిళా పెట్టుబడులను ప్రోత్సహించాలని తెలిపారు. మహిళలు నిర్వహించే వ్యాపారాల కోసం రుణాలు తీసుకుని వ్యాపారాలు పెట్టుకొనే వారు సిజిటిఎంఎస్ఈ స్కీమ్ కింద గ్యారంటీ ఫీజు చెల్లిస్తే ఆ రుణం మొత్తం సెక్యూర్ చేయబడుతుందని మంత్రి తెలియజేశారు. విశ్వాస్ స్కీమ్ ద్వారా ఎక్కువ మంది లబ్ధి పొందేవిధంగా బ్యాంకర్లు సహకరించాలని, ఎస్‌హెచ్‌జీ సభ్యుల కుల, ఆదాయ వివరాయాలను సెర్ప్ అధికారులు బ్యాంక్‌లకు ఇవ్వాలని కోరారు.

సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వాకాటి కరుణ మాట్లాడుతూ మహిళలు పొదుపు చేసుకున్న ఇరవై రెండు వేల కోట్ల రూపాయల్లో సగం మొత్తం వారికి కావాలసినప్పుడు అంతర్గత రుణాలుగా ఉపయోగించుకునే విధంగా బ్యాంకర్లు సహకరించాలన్నారు. మిగిలిన సగం వారికి అధిక మొత్తంలో వడ్డీ వచ్చే విధంగా ఫిక్సెడ్ డిపాజిట్స్ చేయడం ద్వారా బ్యాంకర్లు సహకరించాలని కోరారు. ప్రతి నెల 10 వ తేదీ లోపు బ్యాంక్‌ల ద్వారా మంజూరు చేసిన రుణాల వివరాలను సెర్ప్ ఆఫీసుకు పంపించాలని బ్యాంకర్లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర స్థాయి బ్యాంకర్స్ కమిటీ కన్వీనర్ భాస్కరరావు మాట్లాడుతూ అన్ని బ్యాంక్‌ల వారు డిజిటల్ ఎంసీపీ ద్వారా వచ్చిన రుణ ప్రతిపాదనలు మాత్రమే అంగీకరించాలని, సంఘ సభ్యులకు అవసరమైన రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. బ్యాంకర్ లాగిన్‌లో ఉన్న రుణ ప్రతిపాదనలు త్వరితగతిన క్లియర్ చేయాలి అని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో స్త్రీనిధి బ్యాంక్ ఎండి ప్రసాదరావు, పలువురు బ్యాంకర్లు పాల్గొన్నారు.

## జూన్ 10న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నం పర్యటన

**- ఏర్పాట్లపై సీఎస్ సమీక్ష**



అమరావతి (చైతన్యరథం): జూన్ 10వ తేదీన భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విశాఖపట్నంలో జరిగే కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం మొదటి స్నాతకోత్సవం కార్యక్రమంలో పాల్గొనున్నారు. అందుకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై శుక్రవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయానంద్ వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న మినిట్ టు మినిట్ ప్రోగ్రాం ప్రకారం జూన్ 10వ తేది ఉ.11.30 గం.లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విమానంలో విశాఖపట్నం చేరుకుని మధ్యాహ్నం 3 గం.ల వరకూ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం మొదటి స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొని మధ్యాహ్నం 3.20 గం.లకు విశాఖపట్నం నుండి తిరిగి విమానంలో ఝార్ఖండ్ రాష్ట్ర పర్యటనకు వెళతారని పేర్కొన్నారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి వివిధ శాఖల పరంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అంతేగాక ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం తగిన ఏర్పాట్లు చేయాలని చెప్పారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన కార్యక్రమాల వివరాల మినిట్ టు మినిట్ కార్యక్రమం, వేదిక, తదితర డ్రాఫ్ట్ నివేదిక వివరాలను రూపొందించి రాష్ట్రపతి కార్యాలయం ఆమోదానికి పంపాల్సి ఉన్నందున వెంటనే అందుకు సంబంధించిన వివరాలను పంపాలని వర్చువల్‌గా పాల్గొన్నకేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఉప కులపతి కట్టిమణిని సీఎస్ విజయానంద్ ఆదేశించారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా శాఖల అధికారులు పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, ఐటి శాఖ కార్యదర్శి కె.భాస్కర్, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్, ఐ అండ్ పీ ఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్ల, ఆయుష్ డైరెక్టర్ దినేష్ కుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు. అలాగే వర్చువల్‌గా రాష్ట్ర పోలీస్ డైరక్టర్ జనరల్ హరీశ్ కుమార్ గుప్తా, విశాఖపట్నం జిల్లా కలక్టర్ హరీంద్ర ప్రసాద్, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఉప కులపతి కట్టిమణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 1 నుండి సరుకుల పంపిణీకి డీలర్లు సన్నద్ధంగా ఉండాలి

**- కార్డుదారులకు గౌరవంగా సేవలందించాలి**

**- సమీక్షలో మంత్రి నాదెండ్ల మనోహర్**



అమరావతి (చైతన్యరథం): జూన్ 1వ తేదీ నుండి రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీకి డీలర్లు సన్నద్ధంగా ఉండాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకు ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ చేపడుతోందని ఆయన తెలిపారు. విజయవాడలో శుక్రవారం వివిధ జిల్లాల కలెక్టర్లు, జిల్లా పౌరసర ఫరాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి నాదెండ్ల మనోహర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు పంపిణీకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలన్నారు. గతంలో కార్డుదారుల కుటుంబాలకు కుటుంబ పెద్దలా ఉన్న రేషన్ డీలర్లు అదేవిధంగా ఇప్పుడు కూడా మనసు పెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలందించాలన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన కొలతలతో సరుకులు పంపిణీ చేయాలన్నారు. ధరల పట్టిక, స్టాక్ బోర్డు, పోస్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి దుకాణదారుడు విధిగా వారికి కేటాయించిన పీఓఎస్ మిషన్, బరువు తూచే మిషన్ పనితీరును పరిశీలించుకోవాలన్నారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేస్తామన్నారు. ప్రతినెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరుకులు పంపిణీ పూర్తి చేయాలన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి అయిదో తేదీలోపే దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడి వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు చొరవచూపాలన్నా రు. వాట్సాప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించ డం వల్ల, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవ చ్చన్నారు. ఒకవేళ ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు ఎదురైనాసరే కార్డుదారులకు ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ–పోస్, వెయింగ్ మెషీన్ల రిపేర్లకు సంబంధించి సర్వీసు క్యాంపులు ప్రతి జిల్లాలో ఏర్పాటు చేస్తామన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుంటూ రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని మంత్రి సూచించారు.

## ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే అభివృద్ధి పనులు

●ప్రకాశంనగర్ రోడ్డు అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): నగర ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే అభివృద్ధి పనులు చేపడుతున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక 8వ డివిజన్ ప్రకాశంనగర్‌లోని ఎఫెక్స్ ఆసుపత్రి దగ్గర నుంచి 805 మీటర్ల మేర రూ.కోటి 36 లక్షలతో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులను ఆయన తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ రోడ్డు చాలా రద్దీగా ఉంటుందని, ప్రధానమైన మార్గమన్నారు. అటువంటి రోడ్డు చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నందున కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నిర్మాణం చేపట్టామన్నారు. గత ఐదేళ్ల వైకాపా వారికి ఈ రోడ్డు ఎందుకు కనిపించలేదని ప్రశ్నించారు. పక్కనే ఉన్న దానవాయిపేట రోడ్డును 6 నెలల పాటు నిర్మించారని, దాని వల్ల ఆసుపత్రికి వచ్చే వెళ్లే వారికి, స్థానికంగా వ్యాపారాలు చేసుకునే వారు చాలా ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి పాలనలో జరుగుతున్న పనులన్నీ ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుగుతున్నాయన్నారు. తమ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కార్యక్రమాలు డబుల్ ఇంజన్ మాదిరిగా వెళుతున్నాయన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అంటే ఎలా ఉంటుందో గతంలోనే చెప్పామని, అదే రీతిలో నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతోందన్నారు. నగరంలో చేపట్టే ప్రతి అభివృద్ధి పని ఒక అవగాహన, ప్రజల ఆలోచనలకు తగ్గట్టు చేస్తున్నామన్నారు. అభివృద్ధి ఒకే చోట కాకుండా నగరమంతటా జరిగే చూస్తున్నామన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అవసరం లేక పోయినా డివైడర్లు, ఫుట్ పాత్ లు నిర్మించారని బడుగులు నివసించే ప్రాంతాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల్లో తాము మార్పు చేసి చూపించారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. గతానికి, ఇప్పటికీ జరిగిన తేడా ప్రజలు గమనించాలని కోరారు. రాజమండ్రి నగర ప్రజల 15 ఏళ్ళ కల సాకారం చేసేందుకు గోదావరి గట్టున రివర్ ఫ్రంట్ పనులకు అంకురార్పణ జరిగిందన్నారు. రాజమండ్రిని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో రివర్ ఫ్రంట్ పనులకు శ్రీకారం చుట్టామని, రూ. 8 కోట్లతో అప్పర్ ప్రొమినేట్ ముందుగా చేస్తున్నామని, లోయర్ ప్రొమినేట్ పనులను రూ.14 కోట్లతో చేస్తారని దీంతో మొత్తం రూ.22 కోట్లతో రివర్ ఫ్రంట్ పూర్తవుతుందని ఆయన చెప్పారు. గోదావరి గట్టుకు, అక్కడ ఉన్న ప్రముఖుల విగ్రహాలకు మరింత శోభ చేకూర్చే విధంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాన్యుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ : ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట (చైతన్యరథం): సామాన్యుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించారు. సత్యానందరావు మాట్లాడుతూ శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరిగిందన్నారు. 73 వినతులు వచ్చాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.

## కూలిన గురుకుల పాఠశాల... తప్పిన ప్రమాదం



భీమడోలు (చైతన్యరథం): మండలంలోని పోలసానిపల్లిలో పెను ప్రమాదం తప్పింది. స్థానికంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో తరగతి గదుల భవనం స్లాబు కూలింది. దీంతో గదిలో ఉన్న కంప్యూటర్లు, సైన్స్ పరికరాలు ధ్వంసమయ్యాయి. వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

# నేడే పింఛన్ల పండుగ... ఒకరోజు ముందుగానే

● రాజమహేంద్రవరంలో శనివారం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయనున్న సీఎం చంద్రబాబునాయుడు



అమరావతి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛను నగదును పెంచడంతో పాటు పంపిణీలోనూ పలు మార్పులు తీసుకొచ్చింది. లబ్ధిదారులకు ప్రతి నెలా 1వ తేదీన నగదు అందిస్తూ వారి కళ్లలో ఆనందం నింపుతోంది. 1వ తేదీన ఆదివారం లేదా సెలవు వస్తే, అటు లబ్ధిదారులతో పాటు ఇటు ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా ఒక రోజు ముందుగానే అందిస్తోంది. అందులో భాగంగా జూన్ 1న ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ఈ నెల 31వ తేదీన (శనివారం) పంపిణీ చేసేందుకు నిర్ణయించింది. పెన్షన్ లబ్ధిదారులకు సంబంధించిన నగదును ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసింది. నగదును బ్యాంకుల నుంచి విత్ డ్రా చేయాలని ఇప్పటికే సచివాలయ ఉద్యోగులు సమాచారం ఇచ్చారు. శనివారం ఉదయం 7 గంటలకే నేరుగా ఇంటి వద్దకే వెళ్లి లబ్ధిదారులకు అందించనున్నారు. 31వ తేదీన అందుబాటులో లేకుంటే జూన్ 2వ తేదీన లబ్ధిదారులకు నగదు ఇవ్వనున్నారు. కొత్తగా 71,380 మందికి పెన్షన్లు: ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్ పొందుతున్న భర్త చనిపోతే తదుపరి పింఛన్ భార్యకు అందించేలా కూటమి ప్రభుత్వ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. స్పౌజ్ కేటగిరీ కింద వారందరికీ రాష్ట్రవ్యాప్తంగా 71 వేల 380 మందికి కొత్తగా పెన్షన్లు జారీకి సెర్ప్ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఈ ఏడాది మే నెల నుంచి స్పౌజ్ కేటగిరీ పెన్షన్ల జారీకి ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో నెలకు రూ.4,000 చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 71,380 మందికి కొత్తగా పెన్షన్ల జారీకి ఉత్తర్వులు జారీ అయ్యాయి. జూన్ 12 తేదీన ఈ పెన్షన్లను లబ్ధిదారులకు అందించనున్నట్టు ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఖజానాపై నెలకు 35 కోట్ల రూపాయల మేర అదనపు భారం పడనున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ భరోసా కింద పెన్షన్ పొందుతున్న భర్త చనిపోతే తదుపరి పింఛన్ భార్యకు అందించేలా ఈ స్పౌజ్ కేటగిరీ కింద గతేడాది నవంబర్ నుంచే అమలు చేస్తున్న విషయం తెలిసిందే.

**నేడు రాజమహేంద్రవరంలో చంద్రబాబు పర్యటన :** శనివారం మధ్యాహ్నం చంద్రబాబు రాజమహేంద్రవరంలో పర్యటించనున్నారు. మధ్యాహ్నం కాటైనికోన మండలం చెయ్యేరు చెరువులో పూడికతీత పనులను పరిశీలించి ప్రజాప్రతినిధులతో మాట్లాడతారు. గ్రామం పరిధిలో ఉపాధి హామీ పథకం నిధులతో పూడిక తీసే ఉపాధి కార్మికులతో మాట్లాడనున్నారు. అనంతరం'పేదల సేవలో'లో కార్యక్రమంలో భాగంగా (పీ4) బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు దత్తత ఇచ్చే కార్యక్రమం, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు జరుగుతాయి. 2.10 నుంచి 3.30 గంటల వరకు సీహెచ్ గున్నేపల్లి గ్రామస్థులతో మాట్లాడుతారు. 3.35 నుంచి 5.05 గంటల వరకు నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో చంద్రబాబు పాల్గొంటారు.

# నేటి నుంచి మూడు రోజుల పాటు వర్షాలు



విశాఖపట్నం (చైతన్యరథం): ఏపీలో రానున్న మూడ్రోజుల పాటు వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేసింది. మూడ్రోజులపాటు రాష్ట్రంలో ఆకాశం మేఘావృతమై ఉంటుందని, అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, వైఎస్ఆర్ కడప, అనంతపురం, శ్రీసత్యసాయి, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇప్పటికే రాష్ట్రంలోని తిరుపతి, నెల్లూరు, చిత్తూరు, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో వర్షాలు కురుస్తుండగా.. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కొన్నిప్రాంతాల్లో వర్షపు నీరు రోడ్లను ముంచెత్తడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు కృష్ణానదిపై నిర్మించిన జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల ప్రాజెక్టు ఇన్ ఫ్లో 60 వేల క్యూసెక్కులు ఉండగా.. స్పిల్ వే ద్వారా 60 వేలు, విద్యుత్ ఉత్పత్తికి 17 వేల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. శ్రీశైలం డ్యామ్‌కు 41 వేల క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉండగా.. ప్రస్తుత నీటిమట్టం 821.90 అడుగుల వద్ద కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులుగా ఉంది. నైరుతి రుతుపవనాలు విస్తరణతో తెలంగాణలోనూ అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయి.

**వాయుగుండం ప్రభావంతో తెలంగాణలో వర్షాలు**

బంగాళాఖాతంలోని వాయుగుండం ప్రభావంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. హైదరాబాద్‌లోనూ పలు చోట్ల వర్షం పడింది. తెలంగాణ వ్యాప్తంగా మరో రెండు రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# విశాఖ కుర్రాడికి రూ.1.45 కోట్ల ప్యాకేజీతో ఉద్యోగం



విశాఖపట్నం (చైతన్యరథం): దేశంలోని ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ సంస్థలలో ఒకటైన బిర్లా ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బీఐటీ)కి చెందిన విద్యార్థి రికార్డు నెలకొల్పారు. జార్ఖండ్ రాష్ట్రం రాంచీలోని మెస్రాలో బీటెక్ విద్యార్థి నిడుమోలు లక్ష్మీనారాయణరావు అత్యధిక ప్యాకేజీని అందుకున్నారు. రూబ్రిక్ కంపెనీలో అతను రూ.1.45 కోట్ల ప్యాకేజీతో ఉద్యోగం సంపాదించాడు. లక్ష్మీ నారాయణరావు 2021-25 బ్యాచ్‌కు చెందిన కంప్యూటర్ ఇంజనీర్. గతంలో ఈ సంస్థలోని 6 మంది విద్యార్థులు వివిధ బ్యాచ్‌లలో గరిష్టంగా 52 లక్షల ప్యాకేజీని మాత్రమే అందుకున్నారు. ఇప్పటి వరకు ఏ విద్యార్థికి ఇంత పెద్ద ప్యాకేజ్ అందలేదు. నిడుమోలు లక్ష్మీనారాయణరావు విశాఖపట్టణానికి చెందినవారు. తండ్రి వ్యాపారం చేస్తుండగా, తల్లి ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. ఆయనకు ఒక సోదరి ఉన్నారు. ఇంటర్మీడియట్ వరకు తన విద్యాభ్యాసం సొంతూరులోనే జరిగిందని లక్ష్మీనారాయణ తెలిపారు. తర్వాత బీఐటీలో ఎంపికయ్యానన్నారు. మొదటి నుంచి తనకు ఐటీ రంగం పట్ల ఆసక్తి ఉందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మార్కప్ లాంగ్వేజ్‌పై పని చేస్తున్నానని అన్నారు. ఆ రంగంలో కొత్త కోణాలను రూపొందించాలనే కోరిక ఉందన్నారు.

# రాష్ట్రానికి శాపంగా మారిన జగన్‌రెడ్డి ఆర్థిక దోపిడీ

- ఐదేళ్ల పాలనలో అంతులేని దోపిడీ, అవినీతి... ప్రజా అవసరాలపై ఏమాత్రం పెట్టని దృష్టి
- మండిపడ్డ ఏపీ ప్రభుత్వ విప్ జీవీ ఆంజనేయులు .... నూజండ్లలో కేజీబీవీ భవనం శంకుస్థాపన



వినుకొండ (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో అంతులేని దోపిడీ, అవినీతి జరిగిందని, జగన్‌రెడ్డి ఆర్థిక దోపిడీ కారణంగానే రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుందని ప్రభుత్వ విప్ జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. దోచుకోవడమే లక్ష్యంగా పాలన సాగించిన వైసీపీ ఏనాడు ప్రజా అవసరాలపై ఏమాత్రం దృష్టి పెట్టలేదన్నారు. శుక్రవారం ఈ మేరకు నూజెండ్లలో కేజీబీవీ నూతన భవనానికి ఆయన శ్రీకారం చుట్టారు. నూజండ్లలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో అదనపు తరగతి గదులు, వసతిగృహ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.1.85 కోట్లతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. కమ్మవారిపాలెం ఎస్టీ కాలనీలో రూ.15 లక్షలతో లేఅవుట్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి పెట్టి ఆడబిడ్డలు బాధపడకూడదని, బాగా చదువుకోవాలని, వసతులన్నీ నెంబర్ వన్‌గా ఇవ్వాలని ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీసం అదనపు తరగతి గదుల నిర్మాణం పూర్తిచేయలేకపోయారని, బాలికలకు అదనపు వసతిగృహం కూడా నిర్మించలేకపోయారని మండిపడ్డారు. అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని ఈ సందర్భంగానే అధికారులను ఆదేశించారు. తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన జగన్‌రెడ్డికి మాటలు తప్ప చేతల్లేవన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి జాబ్ లెస్ రాష్ట్రంగా చేశారని, సీఎం చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులను భర్తీ చేస్తున్నారన్నారు. పీఈటీలనూ నియమించి వ్యాయామంలో కూడా పిల్లలను బ్రహ్మాండంగా తీర్చిదిద్దబోతున్నారని తెలిపారు. ఊసుపోక విమర్శలు చేస్తున్న జగన్ ఏడాది లోపే ఇచ్చిన హామీల్లో ఇన్ని అమలు చేసిన రాజకీయ పార్టీ ఎక్కడైనా ఉంటే చూపించమని సవాల్ చేశారు. జగన్‌లా ఏడాదికి రూ.250 చొప్పున పెంచుకుంటూ పోలేదని, ఒక్క సంతకంతో 3వేల పింఛన్‌ను 4వేలు చేసి ప్రతినెలా ఒకటో తేదీనే అందిస్తున్నాం అన్నారు. పేదలకు అన్నం పెట్టే అన్నక్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం మూసివేస్తే ఎన్డీఏ ప్రభుత్వం రాగానే తెరుచుకున్నాయని తెలిపారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం అమలు చేయబోతున్నామని, ప్రతిబిడ్డకు రూ.15 వేల చొప్పున అందిస్తామన్నారు. దీపం పథకం కింద 3ఉచిత సిలిండర్లు అందుతున్నాయని, సిలిండర్లు తీసుకోకపోతే ముందుగానే నగదు అందజేస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద ప్రతి రైతుకు రూ.20 వేల చొప్పున ఇస్తామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు కానుందన్న జీవీ ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో 24 వేల కిలోమీటర్ల మేర గ్రామాల్లో రోడ్లు వేశామని, గత ఐదేళ్లలో వైసీపీ ఏం చేసిందని ప్రశ్నించారు. రూ.861 కోట్లతో 20 వేల కి.మీ రోడ్లను గుంతల రహితంగా తీర్చిదిద్దామని చెప్పారు. నాబార్డు నిధులతో 1,246 కి.మీ. జిల్లా ప్రధాన రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.1.2 లక్షల కోట్లతో జాతీయరహదారులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. జూన్ నుంచే రేషన్ దుకాణాల్లో నిత్యావసరాలు అందజేయడం హర్షణీయమన్నారు. గత వైసీపీ పాలకులు ఎస్సీ, ఎస్టీలకు సరిగా ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవని, ఐదేళ్లలో ఇళ్లు కాలిపోయిన వారికి కూడా కనీసం ఇళ్లు ఇవ్వలేని దుస్థితి చూశామన్నారు. ఐదేళ్లలో ఇళ్లు కాలిపోయిన వారికి ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. కడపలో తెలుగుదేశం పార్టీ మహానాడు కనీవినీ రీతిలో అత్యంత అద్భుతంగా జరిగిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ స్పందన లభించిందన్నారు. కడప మొత్తం పసుపుమయం అయిందన్నారు.

# యార్లగడ్డ ఆదేశాల మేరకు డ్రైన్లపూడిక పనులు ప్రారంభం



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు గన్నవరంలో డ్రైనేజీల పూడికతీత పనులు ప్రారంభమయ్యాయి. వర్షాకాలం ప్రారంభం కావటంతో గ్రామాల్లోని డ్రైనేజీల పూడిక తీసి శుభ్రం చేయాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారులు ఆదేశించారు. ఈ మేరకు గ్రామపంచాయతీ నిధులతో గన్నవరంలో డ్రైనేజీ పనులను ఈ నెల రెండో వారంలో పాటి దిబ్బల వద్ద ఎమ్మెల్యే వెంకట్రావ్ ప్రారంభించారు. వివిధ కారణలతో ఈ పనుల్లో జాప్యం జరుగ్గా ఈ సమస్య ఎమ్మెల్యే దృష్టికి వెళ్ళింది. వెంటనే స్పందించిన యార్లగడ్డ డ్రైనేజీ పనుల్లో జాప్యం జరగటంపై సంబంధిత అధికారులను ప్రశ్నించిన ఆయన తక్షణమే పనులు చేపట్టాలని పంచాయతీ ఈఓ ని ఆదేశించారు. దీంతో శుక్రవారం ఉదయం నుంచి జాతీయ రహదారి పై డ్రైనేజీల్లో సిల్టు తీసి శుభ్రం చేసే పనిని గ్రామపంచాయతీ అధికారులు యుద్ధ ప్రాతిపదికను చేపట్టారు. గన్నవరంలోని ప్రధాన డ్రైన్‌లతోపాటు అంతర్గత రహదారుల్లోని డ్రైనేజీలలో పూడిక తీసి మురుగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకుంటామని పంచాయతీ అధికారులు తెలిపారు.

# జగన్ సంకుచిత మనస్తత్వం వల్లే పేదలు గృహయోగానికి దూరమయ్యారు

- పేదలకు సొంతిళ్లు లేకుండా చేసి వారిని ఏడిపించిన ఘనత జగన్‌దే : ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి అసూయ, దుగ్ధ ఇళ్లులేని నిరుపేదలకు శాపంగా మారిందని, చంద్రబాబు 2014–19లో నిర్మించిన టిడ్కో ఇళ్లలో చిన్నచిన్న పనులు చేయించి పేదలకు ఇవ్వడానికి వైసీపీ ప్రభుత్వానికి మనసురాలేదని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణ శివారులోని ఎన్టీఆర్ నగర్ టిడ్కో సముదాయంలో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థ లబ్దిదారులకు అందించాల్సిన సీలింగ్ ఫ్యాన్ల పంపిణీ ప్రారంభించిన మాజీమంత్రి, గృహస్తులకు ఫ్యాన్లు అందించి వారితో మాట్లాడి అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. పేదలకు ఇచ్చిన మాటకు కట్టుబడి, వారిని ఒక ఇంటివారిని చేయాలన్న సదుద్దేశంతో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల భాగస్వామ్యంతో 2014–19లో టీడీపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టిందన్నారు. టీడీపీ హాయాంలోనే ఇళ్ల నిర్మాణం 80 నుంచి 90 శాతం వరకు పూర్తైందని, రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మౌలికవసతుల కల్పన పనులే నిలిచిపోయాయన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ చంద్రబాబు కట్టించిన ఇళ్లు పేదలకు ఇస్తే, తనకేమి ప్రయోజనమని భావించి బంగారం లాంటి ఇళ్లనుపాడు పెట్టాడని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబుకు, టీడీపీకి పేరొస్తుందన్న దుగ్ధ, అసూయతోనే జగన్ పేదలను 5 ఏళ్లపాటు ఏడిపించాడన్నారు. నివాసానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించకుండా ఇళ్లను పాడుపెట్టింది కాక, తన పార్టీ రంగులేయించి, తానే నిర్మించినట్టు జగన్ గొప్పలు చెప్పుకున్నాడని ప్రత్తిపాటి ఎద్దేవా చేశారు. ఇళ్ల నిర్మాణ పనులు చేసిన కాంట్రాక్టర్లకు వైసీపీ ప్రభుత్వం డబ్బులు చెల్లించకపోవడంతో వారు చేస్తున్న పనులు కూడా ఆపేశారన్నారు. దాంతో నిర్మాణదశ పూర్తై, నివాసానికి సిద్ధంగా ఉన్న లక్షల ఇళ్లు దయ్యాలకు ఆవాసాలుగా మారి నిరుపయోగంగా మారిపోయాయని ప్రత్తిపాటి తెలిపారు. జగన్ విపరీత మనస్తత్వానికి ఇదొక నిదర్శనమని, దానివల్లే ఎంతోమంది ఇళ్లులేని పేదలు నివాసయోగానికి దూరమై 5 ఏళ్లు ఎన్నో బాధలు పడ్డారన్నారు.

# రేపటి నుంచి దుకాణాల నుంచే రేషన్ సరఫరా

అమరావతి (చైతన్యరథం): ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ప్రభుత్వం రేషన్ దుకాణల ద్వారా సరుకుల పంపిణీ చేపడుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ రాష్ట్రంలో కలెక్టర్లు జిల్లా సరఫరా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వ నిర్ణయం మేరకు జూన్ 1 నుంచి డీలర్లు రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలు పంపిణీకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా రేషన్ డీలర్లు పనిచేయాలని కోరారు. గతంలో కార్డుదారుల కుటుంబాలకు పెద్దలా ఉన్న రేషన్ డీలర్లు అదేవిధంగా ఇప్పుడు కూడా మనసు పెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలందించాలన్నారు. రేషన్ దుకాణాల పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూడటం, సరైన కొలతలతో సరుకులు పంపిణీ చేయడం, ధరలు, స్టాక్ బోర్డు, పోస్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ఆదివారాల్లో సైతం సరుకులు పంపిణీ పూర్తి చేయాలన్నారు. ప్రతి నెల ఒకటో తేదీ నుంచి అయిదో తేదీలోపే దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడి వృద్ధులకు ఇంటివద్దే రేషన్ సరుకులు పంపిణీ చేసేందుకు చొరవచూపాలన్నారు. వాట్సాప్ గ్రూపు ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం వల్ల, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ ఎప్పుడైనా సాంకేతిక సమస్యలు ఎదురైనా సరే ప్రత్యామ్నాయ ఇబ్బందిలేకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ జరగాల్సిందేనని స్పష్టం చేశారు.

# అమరావతిలో ఐకానిక్ వంతెన నిర్మాణానికి వేగంగా అడుగులు



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి అనుసంధానతలో కీలకమైన ఐకానిక్ కేబుల్ బ్రిడ్జ నిర్మాణానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. రాజధాని నుంచి విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిని అనుసంధానించేందుకు కృష్ణా నదిపై 6 వరుసలతో ఐకానిక్ బ్రిడ్జ నిర్మించనున్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైపు నుంచి అమరావతిలోకి అడుగు పెట్టేందుకు ఇది ప్రధాన రహదారిగా మారనుంది. దూరాభారం కూడా తగ్గుతుంది. దీని కోసం సమగ్ర సర్వే చేసి డీపీఆర్ ఇచ్చేందుకు ఏడీసీఎల్ సలహా సంస్థ ఎంపికలో నిమగ్నమైంది. ఆర్‌ఎఫ్‌పీ కోసం బిడ్లు ఆహ్వానించింది. ప్రస్తుతం ఈ ప్రక్రియ సాంకేతిక బిడ్ల మదింపు స్థాయిలో ఉంది. ఫైనాన్షియల్ బిడ్ల పరిశీలన కూడా పూర్తయ్యాక కన్సల్టెంట్‌ను ఎంపిక చేస్తారు. ఇప్పటికే అధికారులు క్షేత్రస్థాయిలో పలు ప్రాంతాల్లో మట్టి పరీక్షలు చేయించారు. అమరావతి బృహత్ ప్రణాళిక ప్రకారం రాజధానిలో ప్రధాన ఆర్టీరియల్ రోడ్లు ఎన్ 6, ఎన్ 13లను హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారికి అనుసంధానం చేయాల్సి ఉంది. ఇప్పటికే ఎన్ 6 రోడ్డు అనుసంధానం పూర్తి కావొస్తోంది. ఈ రోడ్డుపై ఎన్‌హెచ్‌ఏఐ చేపట్టిన 6 వరుసల పశ్చిమ బైపాస్ పనులు ముగింపు దశలో ఉన్నాయి. అదనంగా ఎన్ 13 రోడ్డును ఎన్‌హెచ్ 65తో కలపనున్నారు. అమరావతిలో రాయపూడి నుంచి కృష్ణా నదికి అవతల జాతీయ రహదారిపై ఎన్టీఆర్ జిల్లా మూలపాడు వరకు 5.2 కిలోమీటర్ల పొడవున కేబుల్ వంతెన రానుంది. 2019లో అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.1,387 కోట్లతో ఎన్ 10 నుంచి పవిత్ర సంగమం వరకు ఐకానిక్ వంతెనకు శంకుస్థాపన చేసింది. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిని నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పశ్చిమ బైపాస్ రాకతో పాత ప్రతిపాదనను ఉపసంహరించుకుంది.

# గుంటూరులో రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభం

గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నగరంలోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య హై స్కూల్ నందు యడ్ల రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మే 30 నుండి జూన్ 1 వరకు నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ టోర్నమెంట్ ఫర్ మెన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర హాజరైయ్యారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌ను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్, నగర పాలక సంస్థ యస్.ఈ నాగమల్లేశ్వరరావు, రాహుల్ చౌదరి, రత్న దివ్యాస్, గింజపల్లి ప్రసాదరావు, హెచ్ ఫౌండేషన్ సభ్యులు వెంకటేష్, నారాయణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో ఆ ముగ్గురు ఎమ్మెల్యేలు

### మహానాడు విజయవంతమైన నేపథ్యంలో కొండకు

తిరుమల, (చైతన్యరథం): తిరుమలలో శ్రీవారిని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, దర్శించుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కడప గడపలో మే 27, 28, 29, తేదీలలో మహానాడు లక్షలాది మంది పసుపుదళం పాల్గొని విజయవంతం చేశారని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. వరుణ దేవుడు, సూర్య భగవానుడు, దివ్య ఆశీస్సులు అందించి, ఒక చక్కని వాతావరణాన్ని అందించారు. అహ్లాదకరమైన పండుగ వాతావరణంలో ఆకాశమంత అభిమానంతో నింగికి ఎగసిపడే ఉత్సాహంతో, యువత నినాదాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు అద్భుతమైన ప్రసంగంతో, విజయవంతమైందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకున్నట్లు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు.



# సమష్టి కృషితో మహానాడు విజయవంతం

### భాగస్వాములందరికీ ధన్యవాదాలు తెలిపిన ఎంపీ వేమిరెడ్డి



కడప, (చైతన్యరథం): కడపలో మూడు రోజుల పాటు అత్యంత ఘనంగా నిర్వహించిన తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమములో పాల్గొని, విజయవంతం చేసిన జిల్లా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కడపలో ఈ నెల 27, 28, 29 మూడు రోజుల పాటు నిర్వహించిన మహానాడు కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందని, ప్రత్యేకించి మహానాడులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి జాతీయ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం సంతోషకర విషయం అన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకు ఉన్న విలువను ఈ మహానాడు ప్రస్ఫుటం చేసిందన్నారు. యువనేత, మంత్రి నారా లోకేష్ బాబు చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుందని, భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు గొప్ప సలహాలు, సూచనలను అందజేశారన్నారు. ఈ మహానాడులో తొలిసారి ఎంపీగా పాల్గొనడం ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామన్నారు. మహానాడు నిర్వహణలో ఎందరో నేతలు కీలకంగా వ్యవహరించారని, ప్రతి ఒక్కరి కష్టంతో మహానాడు విజయవంతం అయ్యిందన్నారు. రవాణా దగ్గర నుంచి భోజనాల వరకు అన్ని విభాగాలు కలిసి పనిచేయడంతోనే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. పార్టీ అధినేత ఆదేశాలను అమలు చేస్తూ ముందుకు సాగుతామని, ప్రభుత్వానికి, పార్టీకి మరింత మంచి పేరు తెచ్చేలా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# తెలుగుదేశం కార్యకర్తల పార్టీ

### మహానాడులో నిరూపించిన శ్రేణుల ఉత్సాహం, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



నెల్లూరు, (చైతన్యరథం): అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో జరిగిన మహానాడు విజయవంతంలో టీడీపీ కార్యకర్తల పాత్ర కీలకమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు, శుక్రవారం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. మహానాడు విజయానికి కృషి చేసిన కోవూరు నియోజకవర్గ టీడీపీ క్షేత్ర స్థాయి నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియ చేశారు, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావంతో పని చేస్తున్న కార్యకర్తలకు అండగా ఉంటానన్నారు. మహానాడు స్ఫూర్తిగా కొత్త పాత నాయకులు ఐకమత్యంగా పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానన్నారు. మహానాడు సందర్భంగా స్వచ్ఛందంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తల ఉత్సాహం కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట అని చాటి చెప్పేలా ఉందని ప్రశంసించారు.

# ఘనంగా వెంగమాంబ తల్లి బ్రహ్మోత్సవాలు

దుత్తలూరు, (చైతన్యరథం): దుత్తలూరు మండలం నర్రవాడ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ వెంగమాంబ పేరంటాల తల్లి బ్రహ్మోత్సవాల నిర్వహణపై రెవెన్యూ, పోలీస్, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖ, అధికారులతో, ఈవో ఉషారాణి, శ్రీ వెంగమాంబ తల్లి ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతో సమీక్ష సమావేశం జరిగింది. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ హాజరయ్యారు. ఐదు శాఖల అధికారులతో, ఎమ్మెల్యే మాట్లాడారు. వారి శాఖల పనితీరు చేయవలసిన పనులను, ఈవో ద్వారా సమీక్ష నిర్వహించారు అదేవిధంగా గత సంవత్సరం బ్రహ్మోత్సవాలలో జరిగిన లోపాలను, తిరిగి జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకుని బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని, ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. బ్రహ్మోత్సవాలకు వాలంటీర్లను నియమించి, వారి ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వెంగమాంబ తల్లి ఆలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి రూ. 6. 80 లక్షలతో ప్రతిపాదనలు పంపామని, నాలుగు కోట్ల ఐదు లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. శ్రీ వెంగమాంబ తల్లి ఆలయం నుండి ఉదయగిరి కోట శ్రీ ఘటిక సిద్దేశ్వరం వరకు పర్యాటక కేంద్రంగా తయారు చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. దాతలు సహకరించినప్పటికీ, అవసరమైన చోట్ల మాత్రమే నిర్మాణాలు జరిపే విధంగా, చర్చించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. ఇష్టానుసారంగా నిర్మాణాలు జరిపి, మరల వాటిని తొలగించడం లాంటి కార్యక్రమాలు చేపట్ట వద్దన్నారు. జూన్ 15 నుండి 19వ తేదీ వరకు జరుగు బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైనప్పుడు ఆలయ సన్నిధికి చేరుకొని దగ్గరుండి ఏర్పాట్లు చేసేందుకు కూడా నేను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేయడమే అజెండాగా సమీక్ష నిర్వహించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం గోడ పోస్టర్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ వంశీకృష్ణ ఆలయ చైర్మన్ కరుణాకర్ నాయుడు టీడీపీ నాయకులు, గ్రామ పెద్దలు సిబ్బంది తదితరులు ఉన్నారు.



# పసుపు దళానికి ధన్యవాదాలు : ఎమ్మెల్యే దగ్గుపాటి

### సమష్టి కృషితోనే మహానాడు విజయవంతం



అనంతపురము, (చైతన్యరథం): దేవుని గడప కడపలో తెలుగుదేశం పార్టీ మహానాడుకు తరలివచ్చి కనీవినీ ఎరుగని విధంగా విజయవంతం చేసిన పసుపు సైనికులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. దార్శనిక నేత నారా చంద్రబాబు నాయుడుపై నమ్మకం, భావితర నాయకుడు నారా లోకేష్ పై ఉన్న విశ్వాసం ప్రతి ఒక్కరిలో స్పష్టంగా కనిపించిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీకి నిజమైన బలంగా నిలిచి మహానాడును విజయవంతం చేసిన అనంతపురం నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మహానాడు మహా సంబరాన్ని ఎటువంటి ఆటంకాలు లేకుండా, కార్యకర్తలకు అసౌకర్యం కలుగకుండా నిర్వహించిన పార్టీ యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# మహానాడు విజయవంతం.. శ్రేణులకు స్ఫూర్తిదాయకం

### దర్శి టీడీపీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి



దర్శి, (చైతన్యరథం): కడప మహానాడు విజయవంతం కావడం సంతోషకరమని దర్శి టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు పార్టీ శ్రేణుల ఉత్సాహం, నాయకత్వ తేజస్సు, ప్రజా సమస్యలపై సుదీర్ఘ చర్చలు ఈ మహానాడును ప్రత్యేకంగా నిలిపాయని పేర్కొన్నారు. మహానాడు వేదికగా తీసుకున్న తీర్మానాలు, విధాన నిర్ణయాలు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఉండడం విశేషమన్నారు. చంద్రబాబు నాయుడు దూరదృష్టితో లోకేష్ యువశక్తితో పార్టీ మరో విజయ గాథను రాయడానికి సిద్ధమవుతోందన్నారు.

# ప్రజలకు ఏం కావాలో అదే చేద్దాం

- నెల్లూరు నగర పాలక అధికారులతో మంత్రి డాక్టర్ నారాయణ సమీక్ష
- సీజన్ ను బట్టి తగిన ఏర్పాట్లు చేయాలని సూచనలు



నెల్లూరు, (చైతన్యరథం): తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి పనులు జరగాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న అధికారుల పనితీరుకు నిదర్శనంగా నెల్లూరు నగరాన్ని అన్ని విధాల సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఓ ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నట్లు తెలియజేశారు. నెల్లూరులోని మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో నగరపాలక సంస్థ అధికారులతో మంత్రి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నెల్లూరు నగరంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలు, ఎంతవరకు పనులు జరుగుతున్నవి తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజల అభీష్టానికి అనుగుణంగా ఇంకా చేపట్టాల్సిన పనులపై ఆరా తీశారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను గురించి అడిగి తెలుసుకున్నారు. వర్షపు నీరు కాలవల్లో ఎక్కడ నిలవ ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. పలుచోట్ల వర్షపు నీరు నిలిస్తే నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇంకా పలు విషయాలపై మంత్రి నారాయణ నెల్లూరు నగరపాలక అధికారులకు సూచనలు సలహాలు అందజేశారు. తనపై నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజల ఆశలకు అనుగుణంగా సుపరిపాలన అందించడమే తన లక్ష్యమని మంత్రి నారాయణ ఘంటాపథంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్‌తో పాటు ఇంజనీరింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కడప మహానాడు సూపర్ సక్సెస్

## చూసి ఓర్వలేక కుమిలికుమిలి ఏడుస్తున్న దుష్టశక్తులు, కడపపై జగన్‌కు భ్రమలు తొలగిపోయాయన్న మంత్రి సవిత

కడప, (చైతన్యరథం): చరిత్రలో నిలిచిపోయేలా కడపలో నిర్వహించిన టీడీపీ మహానాడు సూపర్ సక్సెస్ అయ్యిందని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత ఆనందం వ్యక్తంచేశారు. మహానాడు విజయవంతానికి కృషి చేసిన టీడీపీ ఉమ్మడి కడప జిల్లా నాయకులకు, కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. కడప మహానాడు విజయంతం కావడంతో, గురువారం నగరంలోని ఓ హోటల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర టీడీపీ నాయకులతో కలిసి ఆమె పాల్గొని మాట్లాడారు. కడప మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఉమ్మడి కడప జిల్లా టీడీపీ నాయకులు, కార్యకర్తలు



ఐక్యంగా, సమన్వయంగా మహానాడును దిగ్విజయంగా నిర్వహించారన్నారు. మహానాడు నిర్వహణకు నియమించిన 13 కమిటీ సభ్యులు కూడా ఈ విజయంలో కీలక పాత్ర పోషించారన్నారు. మహానాడు విజయవంతమవ్వడంలో తాను కూడా భాగస్వామ్యం కావడం అదృష్టమన్నారు. రాయలసీమను అభివృద్ధి చేసిందీ చేస్తున్నదీ కూడా సీఎం చంద్రబాబునాయుడేనన్నారు. రాయలసీమ అభివృద్ధిపై సీఎం చంద్రబాబుకు ప్రత్యేక విజన్ ఉందన్నారు. రాయలసీమలో 2019 వరకూ టీడీపీ హయాంలో రూ.13 వేల కోట్లు నీటిపారుదల ప్రాజెక్టులకు ఖర్చు చేశామన్నారు.

### కడప గడ్డ టీడీపీకి అడ్డా

రాయలసీమ అభివృద్ధి టీడీపీతోనని, రక్తం పారేచోట అభివృద్ధి బాటలు వేయిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. టీడీపీ మహానాడు విజయంతం కావడంతో కొన్ని దుష్టశక్తులన్నీ కుమిలి కుమిలి ఏడుస్తున్నాయన్నారు. కడప తమ గడ్డ అని బీరాలు పలికిన కొందరికి నిన్నటి మహానాడుతో భ్రమలు తొలిగిపోయాయయన్నారు. టీడీపీకి కడప గడ్డ అడ్డా అని రుజువయ్యిందని మంత్రి సవిత స్పష్టంచేశారు.

# తండ్రీ తనయులదే ఘనత

## సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ వల్లే కడప మహానాడు విజయవంతం : టీడీపీ నేత పాలకుర్తి తిక్కారెడ్డి

కర్నూలు, (చైతన్యరథం): కడపలో మూడు రోజుల తెలుగుదేశంపార్టీ మహానాడు గతంలో ఎన్నడూ లేని విధంగా పూర్తిగా విజయవంతమైయిందని చివరి రోజు జరిగిన భహిరంగ సభ నభూతో నభవిష్యతిగా జరిగిందని టీడీపీ నాయకులు అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో ప్రణాళికా బద్ధంగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసి మహానాడు విజయవంతానికి ఎనలేని కృషిచేశారన్నారు. ఈ మహానాడుకు కర్నూలు జిల్లా



నుండి కూడా అంచనాలకు మించి నాయకులు, కార్యకర్తలు హాజరై జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకొని వచ్చారనీ హాజరైన వారందరికీ కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి జిల్లా తెలుగుదేశంపార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకేపోగు ప్రభాకర్, వై నాగేశ్వరరావుయాదవ్, కె. నాగేంద్ర, ఈశ్వర్, పి. రవికుమార్ కలిసి ఏర్పాటు చేసిన పత్రికా, మీడియా ప్రతినిధుల సామావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి తెలుగుదేశంపార్టీకి చెందిన మంత్రివర్యులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు నియోజకవర్గం పార్టీ ఇన్చార్జీలు, తెలుగుదేశం పార్టీకి చెందిన అన్నిస్థాయిల నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానలు, మహానాడు వేడుకకు తమ తమ అనుచరులుతో హాజరై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారనీ తెలియజేశారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కడప మహానాడు గ్రాండ్ సక్సెస్

## అనంత టీడీపీ అధ్యక్షుడు వెంకటన శివుడు

అనంతపురము, (చైతన్యరథం): కడపలో నిర్వహించిన తెలుగుదేశం మహానాడు పార్టీ చరిత్రలో నిలిచిపోయే అద్భుతంగా విజయవంతమయ్యిందని, అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఏపి కార్మిక సంక్షేమ శాఖ బోర్డు ఛైర్మన్ జి. వెంకటశివుడు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడు విజయవంతం చేయడానికి ఉమ్మడి కడప జిల్లా పార్టీ నాయకులు, మహానాడు నిర్వహణకు నియమించిన 13 కమిటీల సభ్యులు సమన్వయంతో పనిచేసి మహానాడును దిగ్విజయంగా నిర్వహించారు. మహానాడు గ్రాండ్ సక్సెస్ అవ్వడానికి కృషి చేసిన అనంతపురము జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీ నాయకులు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. పార్టీ ఆశాకిరణం, యువనేత, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకష్ ప్రతిపాదించిన ఆరు సూత్రాలు పార్టీ ఉన్నతికి దోహదపడతాయన్నారు. కార్యకర్తే అధినేత.. యువదళం.. సామాజిక న్యాయం – పేదల ప్రగతి.. స్త్రీశక్తి..




అన్నదాతకు అండగా పేదల సేవలో సూత్రాలు ఆయుధాలుగా చేసుకొని, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతానికి కృషి జరగాలన్నారు. ఈ మహానాడు విజయవంతం కావడంలో తాను కూడా ఒక భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఉమ్మడి అనంతపురము జిల్లాను అభివృద్ధి చేసిందీ చేస్తున్నదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని ముఖ్యంగా రాయలసీమ అభివృద్ధిపై ఆయనకు ప్రత్యేక ప్రణాళిక ఉందని పేర్కొన్నారు. మహానాడు విజయవంతం కావడంతో వైసీపీ నేతలకు మైండ్ బ్లాంక్ అయిందన్నారు. ప్రతిసారీ రాయలసీమకు ఏం చేశారని పదేపదే అడగడం వైసీపీ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు. గత అయిదేళ్లలో వైసీపీ చేసిందేమీ లేదన్నారు. తమ నాయకుడు చంద్రబాబు రాయలసీమ వాసిగా రాయలసీమను రతనలసీమగా మార్చడానికి అవిశ్రాంతంగా కష్టపడుతున్నాడన్నారు. రాయలసీమలో సాగునీరు, తాగునీరు గురించి వైసీపీ వాళ్ళకు మాట్లాడే అర్హతే లేదన్నారు. మహానాడులో ఏఐ (ఆర్టిఫిషియల్ వీడియోస్)తో భ్రమలు చూపించలేదన్నారు. సూపర్ 6 పథకాలు ఇప్పటికే కొన్ని అమలుచేశామని. అతి త్వరలో అమలు అన్ని పథకాలు అమలు చేస్తామని అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వచ్చే నెలలో అమలు చేస్తున్నామని చెప్పారు. మొదటి నుంచి కర్నూలుకు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తాం అని చెప్పామన్నారు. తెచ్చి తీరుతామన్నారు. మూడు ముక్కలాట ఆడే పరిస్థితి ఉండదన్నారు.

# తప్పులెన్నువారు తమతప్పులెరుగరు

## మాజీ సీఎం జగన్ సహా వైసీపీ నేతలపై విరుచుకు పడిన టీడీపీ ఇన్చార్జి బీటెక్ రవి



పులివెందుల, (చైతన్యరథం): తప్పులెన్నువారు తమతప్పులెరుగరన్న చందంగా నేరాలే వృత్తిగా, ప్రవృత్తిగా రాజకీకాయాలు, వ్యాపారాలు చేసే వైసీపీ నాయకులకు గురువింద పూస మాదిరిగా వ్యవహరిస్తున్నారని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి ధ్వజమెత్తారు. పులివెందుల రింగురోడ్డు చుట్టూ వైఎస్ఆర్ విగ్రహాలు అమర్చారని,ఎక్కడ కూడా వైయస్సార్ విగ్రహానికి తగిలే విధంగా తమ పార్టీ తోరణాలు కట్టలేదని టీడీపీ తోరణాలు తొలగించిన వారిని కఠినంగా శిక్షించాలని అన్నారు.నిజమైన వైయస్సార్ అభిమానులు ఒక్కసారి ఆలోచించాలన్నారు. వైయస్ విజయమ్మపై కేసు నమోదు చేయించిన వారెవరో ఆలోచించాలన్నారు. న్యాయబద్ధంగా షర్మిలకు రావాల్సిన ఆస్తిని రాకుండా చేసింది ఎవరు

రాజశేఖర్ రెడ్డి రాముడైతే లక్ష్మడులాగా పనిచేసిన వ్యక్తి వైఎస్ వివేకానంద రెడ్డిని హత్య కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్నదెవరని నిలదీశారు.

వైయస్ రాజశేఖర్ రెడ్డిని అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారన్నారు.

మహానాడు కార్యక్రమంలో మూడు రోజులు ఏఏ కార్యక్రమాలు జరుగుతాయో తెలియకుండా ఎంపీ విమర్శించడం ఆయన రాజకీయ అవగాహనా రాహిత్యమన్నారు. కడప స్టీల్ ప్లాంట్ ను పది రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు. కడప జిల్లాకు నీటిని ఇచ్చేందుకు గోదావరి పెన్నా నదుల అనుసంధానం,పర్యాటక కేంద్రమైన గండికోటలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పుడు ౧ంచి ఎవరి పైన అయినా కక్ష సాధింపు చర్యలు మేము చేశామని నిరూపించగలరా అని వాలు వివిరారు. పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేసింది వైసీపీ నాయకులే

గతంలో కడప నుండి వస్తున్న తనను అరెస్ట్ చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించిన విషయం అందరికీ తెలుసన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని సీబీఐ అధికారుల నుంచి అవినాష్ రెడ్డి తల్లిని సైతం అడ్డుపెట్టుకొని సీబీఐకి దొరకకుండా తప్పించుకుంది నువ్వు కాదా అని జగన్‌ను ప్రశ్నించారు.

# సమస్యలు సత్వరం పరిష్కరించాలి

## ఎమ్మెల్యే గిత్త జయసూర్య



నందికొట్కూరు, (చైతన్యరథం): పాములపాడు మండలం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ (ఫిర్యాదుల స్వీకరణ) కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించి వారి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి



కర్నూలు, (చైతన్యరథం): మాధవీ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత రెడ్డి పాల్గొన్నారు. పాణ్యం నియోజకవర్గం నుండి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజల సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. త్వరితగతిన పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# టీడీపీకి ఎమ్మెల్యే పల్లె రూ. పదిలక్షల విరాళం

## మహానాడు వేదికగా పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు చెక్ అందజేత

పుట్టపర్తి, (చైతన్యరథం): పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి తెలుగుదేశం పార్టీకి తన వంతు విరాళంగా 10 లక్షల రూపాయల చెక్కును పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందజేశారు. కడప లో జరిగిన రాష్ట్ర మహానాడు వేదిక సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పార్టీకి రూ. 10 లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించి అందుకు సంబంధించిన చెక్కును పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు అందజేశారు.



# బ్రహ్మోస్‌తో శత్రువుకు నిద్రలేని రాత్రులు

**- ప్రధాని మోదీ**



కాన్పూర్: ఆపరేషన్ సిందూర్ సమయంలో మన ఆయుధ శక్తిని యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులు మిగిల్చాయని అన్నారు. శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్ సభలో మాట్లాడిన మోదీ.. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా భారత సైన్యం పనితీరుపై ప్రధాని ప్రశంసలు కురిపించారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థ్యం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను నాశనం చేశాం. భారత ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను గడగడలాడించాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కాన్పూర్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ఆయన.. అమేథీలోని కర్మాగారంలో ఏకే 203 రైఫిల్ ఉత్పత్తి ప్రారంభమైందన్నారు. భారత సైన్యం దాడులకు దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ బయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదన్నారు. పాకిస్థాన్ కుట్రలు, కుతంత్రాలు ఇక పనిచేయబోవని స్పష్టం చేశారు. ప్రతి ఉగ్రదాడికి తగిన సమాధానం చెప్పడమే భారత్ సిద్ధాంతమన్నారు. అందుకు సమయం, అనుసరించే విధానాన్ని సాయుధ బలగాలే నిర్ణయిస్తాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

రాముడి బాటలో ఒక్కసారి వాగ్దానం చేస్తే.. దానిని నెరవేర్చి తీరతాం. ఇదే సరికొత్త భారత్ విదానం. పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. మన అమాయక ప్రజలు హత్యకు గురయ్యారు. మన మహిళల సిందూరం శక్తిని పాకిస్థాన్ చవిచూసింది. పాక్ ఆర్మీ నీడలో తాము సురక్షితంగా ఉంటామని ఉగ్రవాదులు భావించారు. మనం ఆ దేశ సైన్యాన్ని మోకాళ్లపై కూర్చోబెట్టాం. మనం వారి ఎయిర్ బేస్‌లను, మిలిటరీ స్థావరాలను నిమిషాల్లోనే ధ్వంసం చేశాం. ఆపరేషన్ సిందూర్ మన అమ్ములపొదిలో కేవలం ఒక బాణం మాత్రమే అని పాక్ తెలుసుకోవాలి. ఉగ్రవాదంపై మన యుద్ధం ముగియలేదు.. వెనుకడుగు వేయలేదు. మరోసారి ఉగ్రదాడి జరిగితే.. ఈ సారి ఏకంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారినే లక్ష్యంగా చేసుకుంటామని ప్రధాని స్పష్టం చేశారు.

# కిటికీ నుంచి నోట్ల వర్షం

**చీఫ్ ఇంజనీర్ ఇంట్లో కరెన్సీ కట్టలు**



భువనేశ్వర్: తన నివాసంపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు దాడులు చేయనున్నారనే ముందస్తు సమాచారంతో ఓ ప్రభుత్వ ఉన్నతాధికారి తన అపార్ట్‌మెంట్‌లోని కిటికీ నుంచి రూ. 500 నోట్ల నగదు కట్లను విసిరేశాడు. తన బాగోతం బయటపడకూడదనుకున్న సారంగి ఆ డబ్బు అధికారుల కంట పడకూడదని తన ఫ్లాట్ కిటికీ నుంచి నోట్ల కట్టలను బయటకు విసిరాడు. ప్రత్యక్ష సాక్షుల సమక్షంలో కిటికీ నుంచి విసిరిన నగదును అధికారులు రికవరీ చేశారు. ఒడిశా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలో బైకుంఠ నాథ్ సారంగి చీఫ్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.ఆయనపై ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో అతడి నివాసంపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. అలాగే అతడి బంధువులకు సంబంధించిన నివాసాలపై ఏకకాలంలో దాడులు చేశారు. ఈ దాడుల్లో మొత్తం రూ. 2.1 కోట్ల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. భువనేశ్వర్‌లోని అతని ఫ్లాట్‌లో రూ. కోటి నగదు స్వాధీనం చేసుకోగా.. మరో రూ.1.1కోటి నగదును అతడి బంధువు ఇళ్లలో గుర్తించారు. వీటిని వారు స్వాధీనం చేసుకున్నారు. అయితే సారంగి నివాసంలో స్వాధీనం చేసుకున్న నగదులో రూ. 500 నోట్లు, రూ.100, రూ.200, రూ.50నోట్ల కట్టలే అధికంగా ఉన్నాయని అధికారులు చెప్పారు. సారంగి నివాసంలో సోదాలు జరిపిన బృందంలో 26 మంది పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారు. వారిలో ఎనిమిది మంది డీఎస్పీలు, 12 మంది ఎస్సైలు,ఆరుగురు ఏఎస్ఐలతోపాటు సిబ్బంది ఉన్నారు.

# బీఎస్ఎఫ్ దెబ్బతో పాక్‌కు భారీ నష్టం: అమిత్ షా



శ్రీనగర్: పాకిస్థాన్ దుశ్చర్యలను దీటుగా తిప్పికొట్టిన భారత సరిహద్దు భద్రతా దళాల (బీఎస్ఎఫ్)పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసలు కురిపించారు. ఇటీవల చేపట్టిన సైనిక ఆపరేషన్ సమయంలో పాక్ లోని 118 పోస్టులను మన దళాలు ధ్వంసం చేశాయని అన్నారు. వారి సమాచార, నిఘా నెట్‌వర్క్‌ను కూల్చివేశాయన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారిగా జమ్మూ కశ్మీర్లో పర్యటించిన ఆయన మాట్లాడుతూ బీఎస్ఎఫ్ కొట్టిన దెబ్బకు శత్రుదేశం కోలుకునేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందన్నారు. ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిస్పందనగా పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దులోని పౌరులపై దాడులు చేసింది. వీటిని మన బీఎస్ఎఫ్ దళాలు దీటుగా తిప్పికొట్టాయి. దాదాపు 118 పాక్ పోస్టులను ధ్వంసం చేశాయి. శత్రువుల నిఘా వ్యవస్థను ఒక్కొక్కటిగా కూల్చివేశాయి. వాటిని పునరుద్ధరించేందుకు శత్రువులకు దాదాపు నాలుగు నుంచి ఐదేళ్లు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు.

బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నుంచి తనకు అందించిన సమాచారం ప్రకారం.. పాక్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు భారీ దెబ్బ తగిలిందన్నారు. కొంతకాలం పూర్తి సమాచార ఆధారిత యుద్ధాన్ని చేసే పరిస్థితిలో వారు లేరన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ సంసిద్ధతపై అమిత్ షా ప్రశంసలు కురిపించారు. అప్రమత్తంగా ఉంటూ స్పష్టమైన వ్యూహాలను విజయవంతంగా అమలు చేశారని కొనియాడారు. భారత సరిహద్దులో ఎటువంటి దాడులు జరిగినా మొదట ఆ భారాన్ని మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని అన్నారు.

జమ్మూ కాశ్మీర్లో రెండు రోజుల పర్యటనలో భాగంగా.. ఇటీవల పాకిస్థాన్ జరిపిన దాడుల సందర్భంగా నష్టపోయిన కుటుంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార కేంద్రాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించిన పరిహార ప్యాకేజీని కేంద్రం త్వరలో ప్రకటిస్తుందన్నారు. పాక్ దాడుల్లో దెబ్బతిన్న పలు ప్రాంతాలను పరిశీలించిన ఆయన స్థానికులతో మాట్లాడారు.

## బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు

**- ఐదుగురు మృతి**

అమృత్‌సర్: పంజాబ్‌లోని శ్రీముక్త్‌సర్ సాహిబ్ జిల్లాలో బాణా సంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు కార్మికులు మరణించారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని.. సహాయక చర్యలు చేపట్టారు. అందులోభాగంగా క్షతగాత్రులను జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించామని డీఎస్పీ జస్పాల్ సింగ్ తెలిపారు. మరోవైపు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సింగ్వాలీ – కోట్లి రహదారి సమీపంలోని ఈ బాణాసంచా తయారీ కేంద్రంలో శుక్రవారం తెల్లవారుజామున ఈ పేలుడు సంభవించిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. ఈ పేలుడుకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఘటనలో మరణించిన వారంతా వలస కార్మికులను వివరించారు.

# మన నావికాదళ సన్నద్ధత భేష్

**- రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్**



ముంబయి: ఇటీవల ఆపరేషన్ సిందూర్ సందర్భంగా మన సైన్యం దెబ్బకు తోక ముడిచిన పాకిస్థాన్.. ఏదో విధంగా మనను ఆపాలంటూ ఇతర దేశాలను వేడుకుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారత నౌకాదళానికి చెందిన విమాన వాహకనౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను శుక్రవారం రాజ్‌నాథ్ సింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అక్కడి అధికారులతో మాట్లాడారు. అనంతరం ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశం శక్తిమంతమైన దాడులు చేయడంతో భారత్‌ను ఆపాలని పాకిస్థాన్ ప్రపంచదేశాలను వేడుకుంది. మన నిబంధనల ప్రకారమే సైనిక చర్యలను ఆపేశాం. ఆపరేషన్ సమయంలో నేవీ పాత్ర అద్భుతమైనది. పాక్ గడ్డపై ఉన్న ఉగ్రవాద స్థావరాలను వైమానిక దళం నేలమట్టం చేసింది. అదే సమయంలో మన నావికాదళం సముద్రంలో చూపిన సంసిద్ధత పాక్ నావికాదళాన్ని ఎటూ కదలనీయకుండా చేసింది. మన నావికా దళం ముందస్తు మోహరింపుతో పాక్ ధైర్యంపై దెబ్బకొట్టింది. పాక్‌పై నేరుగా దాడులు చేయాల్సిన అవసరం లేదు. మన నావికాదళ సన్నద్ధతే దాయాదికి గట్టి హెచ్చరిక. భారత నావికాదళ శక్తిని, సైనిక చర్యలను, సామర్థ్యాలను చూసి శత్రుదేశం భయాందోళనకు గురైందని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని.. ఇచ్చింది విరామమేనని పేర్కొన్నారు. పాక్ మరో తప్పు చేస్తే ఈసారి కోలుకునే అవకాశమే లేకుండా గట్టిగా బుద్ధిచెబుతామని హెచ్చరించారు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్ ఆపరేషన్ సిందూర్ నిర్వహించి పాక్‌లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పాక్ ప్రతిస్పందనను నావికాదళం పసిగట్టి... తమ సంసిద్ధతను గణనీయంగా పెంచుకునేలా పలు చర్యలు తీసుకుంది. పాక్ లోని కరాచీ పోర్టు లక్ష్యంగా ఐఎన్ఎస్ విక్రాంత్ బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది.

# టీవీ జర్నలిస్టుల ముసుగులో పాక్ గూఢచారులు

**- కీలక సమాచారం అందించిన సీఆర్‌పీఎఫ్ అధికారి**



న్యూఢిల్లీ: టీవీ జర్నలిస్టుల ముసుగులో సీఆర్పీఎఫ్ అధికారికి పాకిస్థాన్ గూఢచారులు గాలం వేసినట్లు వెల్లడయింది. కీలక సమాచారం లీక్ చేస్తే ప్రోత్సాహకాలు కూడా ఇచ్చినట్లు గుర్తించారు. ఇటీవల ఢిల్లీలో అరెస్టయిన సీఆర్పీఎఫ్ ఏఎస్ఐ మోతీరామ్ జాట్‌ను విచారించే కొద్దీ కీలక విషయాలు బయటపడుతున్నాయి.

పహల్గాం ఉగ్రదాడి జరిగిన కొన్ని గంటలకే హోంమంత్రి అమిత్‌షా పర్యటన వివరాలు, 50 పర్యాటక ప్రాంతాల మూసివేత, సీఆర్పీఎఫ్ బలగాల సంఖ్య, వాటి కదలికలు, పహల్గాం ఉగ్రవాదులు నక్కినట్లు బలగాలు అనుమానిస్తున్న ప్రదేశాలు వంటి కీలక సమాచారాన్ని అతడు పాక్‌కు చేరవేసినట్లు తేలిందని ఓ ఆంగ్లపత్రిక కథనంలో పేర్కొంది. అతడు దాదాపు రెండేళ్లుగా టీవీ జర్నలిస్టుల ముసుగులో ఉన్న పాక్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్లతో నిరంతరం సంబంధాలు కలిగిఉన్నట్లు గుర్తించారు. పహల్గాం ఉగ్రదాడి జరిగిన ఏప్రిల్ 22కు దాదాపు ఐదు రోజుల ముందు వరకు అతడు అక్కడి సీఆర్పీఎఫ్ బెటాలియన్ లోనే విధులు నిర్వహించాడు. ఛండీగడకు చెందిన ఓ ప్రముఖ న్యూస్ ఛానల్ రిపోర్టర్‌గా తనను తాను పరిచయం చేసుకొంటూ ఓ మహిళ అతడిని సంప్రదించింది. కొంత సమాచారం ఇవ్వాలని ఆమె కోరింది. వీరి మధ్య కొన్ని ఫోన్, వీడియో కాల్స్, మెసేజ్‌లు చోటుచేసుకొన్నాయి. ఆ తర్వాత నుంచి మోతీరామ్.. ఆమెకు కీలక సమాచారం ఇవ్వడం మొదలు పెట్టాడు. ఆ తర్వాత మూడు నెలలకు పాక్‌కు చెందిన ఇంటెలిజెన్స్ అధికారి ఒకడు అదే న్యూస్ ఛానెల్లో పని చేస్తున్నట్లు చెప్పి పరిచయం చేసుకొన్నాడు. అతడు భద్రతా దళాల మోహరింపునకు సంబంధించిన కీలక సమాచారం, పత్రాలను పాక్‌కు అందించాడు. వీటిల్లో దళాల కదలికలు, మల్టీ ఏజెన్సీ సెంటర్ ఇంటెలిజెన్స్ నివేదికలు, ఉగ్రవాదుల కదలికలను గుర్తించిన లొకేషన్లు కూడా ఉన్నాయి. పాక్‌లోని వ్యక్తులతో సంబంధాలు మొదలైన నాటినుంచి ప్రతి నెలా నాలుగో తేదీన రూ.3,500 అతడికి అందాయి. ఇక కీలక సమాచారం అందజేసిన ప్రతిసారీ రూ.12,000 ముట్టజెప్పారు. ఈ డబ్బులు మోతీరామ్, అతడి భార్య ఖాతాకు వచ్చేవి. కాగా మోతీరామ్ పాక్‌కు అందించిన సమాచారానికి సంబంధించి ఎటువంటి మెసేజ్‌లను ఫోన్ నుంచి డిలీట్ చేయలేదని అధికారులు గుర్తించారు.

# కెనడాలో భీకర కార్చిచ్చు

## - వేలమంది తరలింపు



కెనడా పశ్చిమాన సస్కట్చివాన్ ప్రావిన్స్‌లో కార్చిచ్చు వ్యాపించడంతో అత్యవసర పరిస్థితి విధించారు. ఇప్పటికే మాంటోబా ప్రావిన్స్‌లో దీని కారణంగా దాదాపు 17వేల మందిని ఇళ్లు ఖాళీ చేయించి.. సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తాము తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నామని సస్కట్చివాన్ ప్రావిన్స్ ప్రీమియర్ స్కాట్మో పేర్కొన్నారు. విపత్తును ఎదుర్కోవడానికి సిద్ధంగా అన్ని చర్యలూ తీసుకున్నామన్నారు.

ఈ ప్రావిన్స్‌నుంచి ఇప్పటికే 4వేల మందిని తరలించారు. 6,69,000 ఎకరాల్లో ఇది వ్యాపించింది. పరిస్థితి ఏమాత్రం అనుకూలంగా లేదని.. రానురాను సంక్లిష్టంగా మారే అవకాశముందని సిబ్బంది చెబుతున్నారు. ఇక బుధవారం మాంటోబా ప్రావిన్స్‌లో అత్యవసర పరిస్థితి విధించారు. చిన్న చిన్న ఊళ్లను ఖాళీ చేయిస్తున్నారు. ఇటీవల కాలంలో ఎన్నడూ ఈస్థాయి కార్చిచ్చు చూడలేదని అధికారులు అంటున్నారు. ప్రజలను తరలించేందుకు కెనడా వైమానిక దళం రంగంలోకి దిగింది. ఈ ప్రావిన్స్‌లో 1,73,000 ఎకరాలు కాలి బూడిదయ్యాయి. రెండు లేదా మూడు రోజులు వర్షం పడితేగానీ ఈ కార్చిచ్చు అదుపులోకి రాదని భావిస్తున్నారు. ఇక్కడినుంచి వస్తున్న పొగ.. అమెరికాలోని మిన్నెసోటా, మిషిగాన్ తదితర రాష్ట్రాలవైపు వెళ్తోంది. ఈ రెండు ప్రావిన్సుల్లోనే 2025లో 15 లక్షల ఎకరాలు దగ్ధమయ్యాయి. కెనడా సహజ వనరుల విభాగం లెక్కల ప్రకారం మొత్తం 6,000 కార్చిచ్చులు కలిపి 3.7 కోట్ల ఎకరాలను కాల్చేసినట్టు తెలుస్తోంది. కెనడా కార్చిచ్చుల వల్ల అమెరికాలో ప్రజలు శ్వాసకోశ ఇబ్బందులు పడుతున్నట్టు ది అమెరికన్ లంగ్ అసోసియేషన్ 2025లో ఇచ్చిన స్టేట్ ఆఫ్ ది ఎయిర్ రిపోర్టు పేర్కొంది.

# అమెరికాలో జిన్‌పింగ్ కుమార్తె?

### హార్వర్డ్‌లో చదివిన చైనా అధ్యక్షుడి తనయ - యూఎస్‌లో రహస్య జీవనమంటూ కథనాలు



అమెరికాలోని చైనీయుల వీసాలను రద్దు చేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు ఆ దేశ విదేశాంగ మంత్రి మార్కో రూబియో ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా నిర్ణయంపై చైనా విద్యార్థుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో అమెరికాకు చెందిన రాజకీయ కార్యకర్త లారా లూమర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు జిన్పింగ్ కుమార్తె జి మింగ్జి మసాచుసెట్స్‌లో నివసిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మింగ్జిని కెమెరా ముందుకుతీసు కొచ్చి ఆమె తండ్రి విధానాల గురించి ప్రశ్నిస్తానంటూ లూమర్ పేర్కొన్నారు. లూమర్ వ్యాఖ్యలతో జి మింగ్జి అంశం తెరపైకి వచ్చింది. దీంతో ఆమె గురించి తెలుసుకునేందుకు నెటిజన్లు ఆసక్తి చూపుతున్నారు.

**అత్యంత రహస్యంగా జీవనం..**

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కుమార్తె జి మింగ్జి. ఆమె జీవితం అత్యంత రహస్యంగా కొనసాగుతోంది. చైనాలోని బెజియాంగ్ యూనివర్సిటీలో చదువుకున్నారు. తరువాత వేరే పేరుతో హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో సైకాలజీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసినట్లు తెలుస్తోంది. తర్వాత ఆమె తిరిగి చైనాకు వెళ్లిపోయారు. అయితే, తన చదువు కొనసాగించేందుకు ఆమె తిరిగి హార్వర్డుకు వచ్చి ఉండొచ్చని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. మింగ్జి ఉంటున్న ప్రాంతం, ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అన్ని విషయాలను చైనా అధికారులు ఎప్పటికప్పుడు ఎవరికీ తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో ఆమె ఎక్కడ ఉంటుంది, ఏం చేస్తుంది అనే దానిపై కచ్చితమైన సమాచారం లేదు. కాగా.. ఆమె ప్రభుత్వ భద్రతలో మసాచుసెట్స్‌లో ఉంటున్నట్టు పలు కథనాలు వెల్లడిస్తున్నాయి. యూఎస్‌లో చదువుతున్న చైనా విద్యార్థుల్లో కొందరి వీసాలు రద్దు చేయనున్నట్టు రూబియో ప్రకటించారు. వారిలో చైనా కమ్యూనిస్టు పార్టీతో సంబంధాలున్నవారు కూడా ఉంటారన్నారు. అయితే దీన్ని బీజింగ్ తీవ్రంగా ఖండించింది. ఆ దేశ విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ మాట్లాడుతూ.. యూఎస్ చర్య రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. జాతీయ భద్రత ముసుగులో అమెరికా భావజాలాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఇదిలాఉండగా.. యూఎస్‌లోని ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి ట్రంప్ సర్కారుకు మధ్య వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈక్రమంలోనే జి మింగ్జి గురించి బయటకు రావడం గమనార్హం.

# సింధు జలాలపై రాజీపడం

## - మరోసారి పాక్ ఆర్మీ చీఫ్ ప్రేలాపనలు



సింధూ జలాలే పాక్‌కు ఎర్రగీత అని.. దానిపై ఎటువంటి రాజీ లేదని పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్ మరోసారి ప్రేలాపనలకు దిగారు. పాక్‌లోని విశ్వవిద్యాలయాల ఉపకులపతులు, ప్రధాన అధ్యాపకులు, సీనియర్ అధ్యాపకుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. “నీరే పాకిస్థాన్ రెడ్‌లైన్. 24 కోట్లమంది దేశవాసుల ప్రాథమిక హక్కు అయిన దానిపై ఎటువంటి రాజీని అనుమతించం. కాశ్మీర్‌పై ఎటువంటి ఒప్పందాలు సాధ్యం కావు. కాశ్మీర్‌ను మేం ఎప్పటికీ మర్చిపోం. నేను ప్రస్తుతం ఈ స్థితిలో ఉన్నానంటే అది మా తల్లిదండ్రులు, టీచర్ల వల్లే. పాకిస్తాన్ గాథను కచ్చితంగా తర్వాతి తరాలకు చేరవేయాలి. వారి వ్యక్తిత్వాలను మలచడం మీ బాధ్యత. బలోచ్ వేర్పాటువాదం పూర్తిగా విదేశీయులదే. స్థానిక ప్రజలతో దానికి సంబంధం లేదు” అని వ్యాఖ్యానించారు. వాస్తవానికి పహల్గాం ఉగ్రదాడిని ప్రేరేపించింది కొన్నాళ్ల క్రితం అసీం మునీర్ ‘కశ్మీర్ జీవనాడి’ అంటూ చేసిన ప్రసంగమే అన్న విమర్శలూ ఉన్నాయి. ఈ ఉగ్రదాడి తర్వాత భారత్ 1960ల నాటి సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. నాటినుంచి పాకిస్థానీ నేతలు భారత్‌పై తరచూ బెదిరింపులకు దిగుతున్నారు. ఒప్పందం జరిగిన నాటినుంచి సస్పెండుకు గురికావడం ఇదే తొలిసారి. అనంతరం పాక్‌ని ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేయడం.. అనంతరం ఇరుదేశాల సైనిక ఘర్షణ చోటుచేసుకొన్నాయి. దీనిలో దాదాపు 8కి పైగా పాక్ సైనిక స్థావరాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉపనదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగుల (ఎమ్ఎఎఫ్)గా ఉంది. సింధు నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. వీటి సామర్థ్యం 135 ఎంఏఎఫ్‌గా ఉంది.

# భారత్‌తో మరింత మైత్రికోసం..

## కెనడా విదేశాంగ శాఖ మంత్రి



భారత్, కెనడాల మధ్య సంబంధాలను పునర్నిర్మించుకోవడంపై దృష్టిసారించామని కెనడా విదేశీ వ్యవహారాల మంత్రి అనితా ఆనంద్ పేర్కొన్నారు. ఇటీవల ఆమె విదేశాంగ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ ఆమెతో ఫోన్‌లో మాట్లాడారు. ఈసందర్భంగా పలు దౌత్యపరమైన విషయాలను గురించి వీరు చర్చించారు. ఈ నేపథ్యంలోనే అనిత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ న్యూఢిల్లీతో సంబంధాలు మెరుగుపర్చుకోవడం కోసం ఎదురు చూస్తున్నామన్నారు. అందుకు ఒక్కో అడుగు ముందుకువేస్తున్నట్టు తెలిపారు. నిజ్జర్ హత్య కేసును అనిత ప్రస్తావిస్తూ.. చట్టబద్ధమైన పాలన ఎప్పటికీ రాజీపడదన్నారు. కేసుపై విచారణ కొనసాగుతోందన్నారు. ఇదే సమయంలో భారత్‌తో సంబంధాలు మెరుగు పరుచుకోవడం కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలతో సత్సంబంధాలు ఏర్పరుచుకోవడంలో ఇది ఒక భాగమని ఆమె వెల్లడించారు. ఇక, ట్రూడో అధికారంలో ఉన్న సమయంలో భారత్ దెబ్బతిన్న సంబంధాలను తిరిగి పునరుద్ధరిస్తామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఇప్పటికే అనేకసార్లు పేర్కొన్నారు. కెనడియన్లు వ్యక్తిగతంగా, ఆర్థికంగా, వ్యూహాత్మకంగా భారత్‌తో సంబంధాలు కలిగిఉంటారన్నారు. సంబంధాలు తెగిపోవడానికి కారణమైన విభేదాలను పరిష్కరించడానికి తాము కృషి చేస్తామన్నారు. దశాబ్దాల తరబడి మిత్ర దేశాలుగా ఉన్న భారత్, కెనడాల మధ్య సంబంధాలు ఇటీవల బాగా దెబ్బతిన్నాయి. కెనడా మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో గతంలో ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని చేసిన వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ వెంటనే వాటిని తిప్పికొట్టింది. ఆ క్రమంలోనే వరసగా జరిగిన కొన్ని పరిణామాలతో ఉభయదేశాల దౌత్య, వాణిజ్య సంబంధాలు క్షీణించాయి. ఈ నేపథ్యంలో కెనడా ఎన్నికల్లో కార్నీ నేతృత్వంలోని లిబరల్స్ పార్టీ భారీ ఆధిక్యంలో విజయం సాధించింది. ఆయన భారత్‌కు అనుకూలంగా ఉండడంతో భవిష్యత్తులో ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఇజ్రాయెల్‌పై ఫ్రాన్స్ ఫైర్!

### మానవీయ సాయానికి అడ్డంకులపై మెక్రాన్ ఆగ్రహం



గాజాపై ఇజ్రాయెల్ వైఖరి విషయంలో ఫ్రాన్స్ తీవ్ర అసహనంతో ఉంది. మానవీయ సాయం అందకుండా అడ్డుకుంటే టెల్ అవీవ్‌పై కఠిన వైఖరి అవలంబిస్తామని అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ హెచ్చరించారు. ఫ్రాన్స్ రెండు దేశాల సిద్ధాంతానికి కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. “మానవీయ సాయానికి అడ్డంకులు భరించలేని పరిస్థితిని సృష్టిస్తున్నాయి. ఇప్పుడు స్పందించకపోతే పరిస్థితి గంటలు, రోజుల్లోనే దిగజారి పోతుంది. అందుకే మేం సమష్టిగా కఠిన వైఖరి అవలంభిస్తాం. ఇజ్రాయెల్‌పై ఆంక్షల అంశాన్ని కూడా ఫ్రాన్స్ పరిశీలిస్తుంది. మేం మానవతా సాయం అందించడానికి వీలుగా.. ఇజ్రాయెల్ తన వైఖరి మార్చుకొంటుందని ఆశిస్తున్నాను. పాలస్తీనా– ఇజ్రాయెల్ సమస్యకు రాజకీయ పరిష్కారం అవసరమని నమ్ముతున్నాం. పాలస్తీనా ఉండాల్సిన అవసరం చాలా ఉంది” అని మెక్రాన్ పేర్కొన్నారు. ఆ సమయంలో సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్ కూడా పక్కనే ఉన్నారు. ప్రపంచ దేశాల ఒత్తిడికి తలొగ్గిన ఇజ్రాయెల్ 11 వారాల బ్లాకేడ్‌ను ఇటీవలే తొలగించింది. పరిమితస్థాయిలో సహాయాన్ని అనుమతించింది. ఇటీవల కాలంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ పాలస్తీనా ఏర్పాటువైపు మొగ్గు చూపారు. ఇది ఇజ్రాయెల్ ఆగ్రహానికి కారణం కాగా.. పశ్చిమ దేశాల్లో విభేదాలను తీవ్రం చేసింది. జూన్ 17– 20 మధ్య ఐరాస సమావేశంలో పాలస్తీనా ఏర్పాటుకు అవసరమైన రోడ్‌మ్యాప్‌ను తీసుకొచ్చేందుకు ఫ్రాన్స్ సౌదీ అరేబియా ప్రయత్నాలు చేస్తున్నాయి.

మరోవైపు, గాజాలో కాల్పుల విరమణ, బందీల విడుదల కోసం అమెరికా ప్రతిపాదనలను హమాస్ తిరస్కరించింది. అంతకుముందు అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ జరిపిన చర్చల్లోని అంశాలకు... ఈ ప్రతిపాదనలు పూర్తి వ్యతిరేకంగా ఉన్నాయని పేర్కొంది. ఇక అమెరికా ప్రత్యేక ప్రతినిధి విట్కాఫ్ ఇటీవల ఓ కాల్పుల విరమణ ప్రతిపాదనను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని ప్రకారం హమాస్ సజీవంగా ఉన్న 10మంది బందీలను అప్పగించడంతోపాటు.. 18 మంది మృతదేహాలను కూడా ఇవ్వాలి. రెండు దశల్లో ఇది జరగాలి. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ 60 రోజులు కాల్పుల విరమణను పాటించడంతోపాటు.. తమ బందీలుగా ఉన్న




## చరిత్ర సృష్టించిన ఫిల్ సాల్ట్

*ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్‌లో తొలి క్వాలిఫయర్ మ్యాచ్ గురువారం(మే 29) చండీగఢ్‌లోని మహారాజా యాదవీంద్ర సింగ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగింది. ఇక్కడ ఆర్సీబీ జట్టు 10 ఓవర్లు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ సమయంలో లక్ష్యాన్ని ఛేదించే సమయంలో ఆర్సీబీ ఓపెనర్ ఫిల్ సాల్ట్ మరోసారి గొప్ప ఫామ్‌లో ఉన్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభించేటప్పుడు ఫిల్ సాల్ట్ మొత్తం 27 బంతులు ఎదుర్కొన్నాడు. అదే సమయంలో సాల్ట్ 207.41 స్ట్రైక్ రేట్‌తో అజేయంగా 56 పరుగులు సాధించగలిగాడు. ఈ సమయంలో ఫిల్ సాల్ట్ 6 ఫోర్లు, 3 అద్భుతమైన సిక్సర్లు అతని బ్యాట్ నుంచి వచ్చాయి.*

*గొప్ప రికార్డును సాధించిన ఫిల్ సాల్ట్ ఐపీఎల్ క్వాలిఫయర్-1 మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేయడం ద్వారా 28 ఏళ్ల ఇంగ్లీష్ బ్యాటర్ కీలక రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అతను ఐపీఎల్ చరిత్రలో తక్కువ బంతుల్లో 1000 పరుగులు చేసిన మూడో ఆటగాడిగా నిలిచాడు. ఆర్సీబీ జట్టు తరఫున ఆ ఘనత సాధించిన మొదటి ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. మొదటి స్థానంలో విధ్వంసక ఆల్‌రౌండర్ ఆండ్రీ రసెల్ ఉన్నాడు. ఆండ్రీ రస్సెల్ కేవలం 545 బంతుల్లో 1000 పరుగుల మార్కును చేరుకున్నాడు. రస్సెల్ తర్వాత ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ ట్రావిస్ హెడ్ రెండో స్థానంలో ఉన్నాడు. ట్రావిస్ హెడ్ 575 బంతుల్లో తన మొదటి 1000 ఐపీఎల్ పరుగులను పూర్తి చేశాడు. ఇప్పుడు ఫిల్ సాల్ట్ మూడో స్థానానికి చేరుకున్నాడు. ఫిల్ సాల్ట్ 576 బంతుల్లో 1000 ఐపీఎల్ పరుగుల మార్కును చేరుకున్నాడు.*

*ఈ ముగ్గురు దిగ్గజాల తర్వాత ఆఫ్రికన్ వికెట్ కీపర్ హెన్రిచ్ పేరు నాల్గవ స్థానంలో ఉంది. హెన్రిచ్ క్లాసెన్ 594 బంతుల్లో ఐపీఎల్‌లో 1000 పరుగుల మార్కును పూర్తి చేశాడు. హెన్రిచ్ క్లాసెన్ తర్వాత వీరేంద్ర సెహ్వాగ్ ఐదో స్థానంలో ఉన్నాడు. సెహ్వాగ్ 604 బంతుల్లో ఈ ఘనతను సాధించాడు.*

# గుజరాత్ ఇంటికి.. ముంబై ముందుకి

## 20 పరుగుల తేడాతో విజయం - రేపు పంజాబ్‌తో క్వాలిఫయర్ 2లో ఢీ



ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్ క్వాలిఫయర్-2కు అర్హత సాధించింది. శుక్రవారం ముల్లాన్‌పూర్ వేదికగా ఉత్కంఠగా సాగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ముంబై ఇండియన్స్ 20 పరుగుల తేడాతో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించింది. ఈ గెలుపుతో ముంబై ఇండియన్స్ క్వాలిఫయర్-2లో పంజాబ్ కింగ్స్‌తో ఆడనుండగా.. గుజరాత్ టైటాన్స్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

229 పరుగుల లక్ష్యఛేధనకు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 208 పరుగులే చేసి ఓటమిపాలైంది. సాయి సుదర్శన్(49 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 80), వాషింగ్టన్ సుందర్(24 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 48) పోరాడినా ఫలితం లేకపోయింది. ముంబై ఇండియన్స్ బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్(2/56) రెండు వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా, రిచర్డ్ గ్లీసన్, మిచెల్ సాంట్నర్, అశ్వని కుమార్ తలో వికెట్ తీసారు.

అంతకు ముందు ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(50 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్స్‌లతో 81) విధ్వంసకర హాఫ్ సెంచరీతో చెలరేగగా.. జానీ బెయిర్ స్టో(22 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 47), సూర్యకుమార్ యాదవ్(20 బంతుల్లో ఫోర్, 3 సిక్స్‌లతో 33), హార్దిక్ పాండ్యా(9 బంతుల్లో 3 సిక్స్‌లతో 22 నాటౌట్) వేగంగా పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(2/53), సాయి కిషోర్(2/42) రెండేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్(1/37) ఓ వికెట్ పడగొట్టాడు. ఆఖరి ఓవర్‌లో హార్దిక్ పాండ్యా చేసిన పరుగులతో పాటు బుమ్రా(1/27) అసాధారణ బౌలింగ్ ముంబైకి విజయాన్నందించింది.

### శుభ్‌మన్ గిల్ విఫలమైనా..

229 పరుగుల భారీ లక్ష్యఛేధనలో గుజరాత్ టైటాన్స్‌కు శుభారంభం దక్కలేదు. ట్రెంట్ బౌల్ట్ వేసిన తొలి ఓవర్‌లోనే శుభ్‌మన్ గిల్(1)ఎల్బీగా వెనుదిరిగాడు. క్రీజులోకి కుశాల్ మెండీస్ రాగా.. మరో ఓపెనర్ సాయి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. దూకుడుగా ఆడిన ఈ జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. దాంతో పవర్ ప్లేలో గుజరాత్ వికెట్ నష్టానికి 66 పరుగులు చేసింది. ఆ వెంటనే కుశాల్ మెండీస్(20) హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 64 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

### చెలరేగిన సాయి సుదర్శన్..

క్రీజులోకి వాషింగ్టన్ సుందర్ రాగా.. సాయి సుదర్శన్ తన జోరును కొనసాగించాడు. ఈ క్రమంలో అతను 28 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సాయి సుదర్శన్‌కు అండగా వాషింగ్టన్ సుందర్ కూడా అద్భుతమైన షాట్స్ ఆడాడు. దాంతో గుజరాత్ స్కోర్ బోర్డు పరుగెత్తగా.. ముంబై ఆటగాళు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. ట్రెంట్ బౌల్ట్ బౌలింగ్‌లో వాషింగ్టన్ సుందర్ వరుసగా రెండు సిక్స్‌లు బాదగా.. డగౌట్‌లో రోహిత్ శర్మ నెత్తికి చేతులు పెట్టుకున్నాడు.

### మలుపు తిప్పిన బుమ్రా..

హాఫ్ సెంచరీకి చేరువైన సుందర్‌ను బుమ్రా స్టన్నింగ్ యార్కర్‌తో క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 84 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్ కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. కానీ సాయి సుదర్శన్‌ను గ్లీసన్ ఔట్ చేయడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. క్రీజులోకి వచ్చిన రాహుల్ తెవాటియా ఓ భారీ సిక్సర్ బాది ఆశలు రేకెత్తించగా.. రూథర్ ఫోర్డ్ భారీ షాట్ ఆడే ప్రయత్నంలో ఔటయ్యాడు. 19వ ఓవర్‌లో షారూఖ్ ఖాన్ సిక్సర్ బాదడంతో ఆఖరి ఓవర్‌లో గుజరాత్ విజయానికి 24 పరుగులు అవసరమయ్యాయి. ఆఖరి ఓవర్‌ను గ్లిసన్, అశ్వని కుమార్ కట్టడిగా వేయడంతో ముంబై విజయం లాంఛనమైంది.

### చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ

ముంబై ఇండియన్స్ స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. ఐపీఎల్‌లో 7 వేల పరుగుల మైలురాయి అందుకున్న రెండో బ్యాటర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్‌తో జరుగుతున్న ఎలిమినేటర్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్ ఆరంభంలోనే రోహిత్ శర్మకు రెండు లైఫ్స్ లభించాయి. ప్రసిధ్ కృష్ణ వేసిన రెండో ఓవర్‌లోనే రోహిత్ శర్మ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను గెరాల్డ్ కోయిట్జీ నేలపాలు చేశాడు. ఆ క్యాచ్ పట్టి ఉంటే రోహిత్ 4 పరుగులకే ఔటయ్యేవాడు. సిరాజ్ వేసిన ఆ మరుసటి ఓవర్‌లోనే రోహిత్ శర్మ ఇచ్చిన ఈజీ క్యాచ్‌ను వికెట్ కీపర్ కుశాల్ మెండీస్ వదిలేసాడు.

ఈ క్యాచ్ పట్టినా రోహిత్ 12 పరుగులకే వెనుదిరిగేవాడు. ఈ అవకాశంతో చెలరేగిన రోహిత్ శర్మ.. 28 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే అతను ఐపీఎల్‌లో 7వేల పరుగుల మైలురాయి అందుకున్నాడు. రదీష్ ఖాన్ వేసిన 9వ ఓవర్ నాలుగో బంతిని సిక్సర్ తరలించడం ద్వారా రోహిత్ ఈ ఫీట్ సాధించాడు. 7వేల పరుగుల మైలురాయితో పాటు 300 సిక్స్‌ల క్లబ్‌లో చేరాడు.

ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీ(8618) పరుగులతో అగ్రస్థానంలో ఉండగా.. రోహిత్ శర్మ(7000) రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. శిఖర్ ధావన్(6769), డేవిడ్ వార్నర్(6565), సురేశ్ రైనా(5528), ధోనీ(5439) పరుగులతో తర్వాతి స్థానాల్లో నిలిచారు. ఐపీఎల్‌లో అత్యధిక సిక్స్‌లు కొట్టిన జాబితాలో క్రిస్ గేల్(357) అగ్రస్థానంలో ఉండగా.. రోహిత్ శర్మ(300), విరాట్ కోహ్లీ( 291), ధోనీ(364) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

# ప్రధానిని కలిసిన సూర్యవంశీ



రాజస్థాన్ రాయల్స్ తరఫున ఈ ఐపీఎల్ సీజన్‌లో అరంగేట్రం చేసి, సంచలన ఇన్నింగ్స్‌లు ఆడిన వైభవ్ సూర్యవంశీ ప్రధాని నరేంద్ర మోదీని కలిశాడు. అనంతరం ఈ యువ క్రికెటర్ ప్రధాని కాళ్లకు నమస్కరించి ఆశీర్వాదం అందుకున్నాడు. 'నేను సంచలన యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ, అతడి కుటుంబాన్ని పట్నా ఎయిర్‌పోర్టులో కలిశాను. యావత్ భారతావని అతడి క్రికెట్ నైపుణ్యాలను ప్రశంసిస్తోంది. అతడి భవిష్యత్తు గొప్పగా సాగాలని ఆకాంక్షిస్తున్నా..' అని ప్రధాని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్టు పెట్టారు.

ఇటీవలే ప్రధాని.. మన్కి బాత్‌లో ఈ టీనేజ్ క్రికెటర్ ఐపీఎల్‌లో సాధించిన అద్భుతాల గురించి ప్రశంసించిన విషయం తెలిసిందే. 'ఐపీఎల్‌లో.. బిహార్ బిడ్డ వైభవ్ సూర్యవంశీ అద్భుతమైన ఆటతీరును చూశాను. అంత చిన్న వయసులో వైభవ్ గొప్ప రికార్డును సృష్టించాడు. ఈ ప్రదర్శన వెనుక అతడి కఠోర శ్రమ ఉంది' అని ప్రధాని అభినందించారు. అలాగే వైభవ్ చేసిన కృషి గురించి కూడా మాట్లాడారు. 'వైభవ్ తన ప్రతిభను మెరుగుపరుచుకోవడానికి వివిధ స్థాయిల్లో అనేక మ్యాచ్‌లు ఆడాడు. మీరు ఎంత ఎక్కువగా ఆడితే అంత ఎక్కువగా ప్రకాశిస్తారు. వీలైనంత ఎక్కువగా మ్యాచ్లు ఆడటం, పోటీల్లో పాల్గొనడం చాలా ముఖ్యం. మా ప్రభుత్వం ఎప్పుడూ యువ క్రీడాకారులకు అండగా ఉంటుంది' అని ప్రధాని మోదీ యువకుల్లో క్రీడాభిరుచిని ప్రోత్సహించేలా ప్రసంగించారు.

రాజస్థాన్ రాయల్స్ ఆటగాడైన వైభవ్ సూర్యవంశీ తన తొలి సీజన్‌లోనే అదరగొట్టాడు. కేవలం ఏడు మ్యాచుల్లోనే 252 పరుగులు చేసి ఔరా అనిపించాడు. ఇందులో ఓ రికార్డు సెంచరీ కూడా ఉంది. జైపుర్ వేదికగా గుజరాత్ టైటాన్స్ మీద కేవలం 35 బంతుల్లోనే శతకం సాధించాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన రెండో సెంచరీ బాదిన క్రికెటర్‌గా, అతి పిన్న వయస్కుడిగా కూడా రికార్డులు నెలకొల్పాడు. ఆ మ్యాచ్‌లో మొత్తంగా 38 బంతుల్లో 101 పరుగులు చేశాడు. కేవలం 14ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ తన ఆటతీరులో ఎంతో పరిణతి ప్రదర్శించి అందరి ప్రశంసలూ అందుకున్నాడు.

## నమ్మొద్దు.. అవన్నీ రూమర్లు

'హరిహర వీరమల్లు' నిర్మాత ఎఎం రత్నం స్పృహ తప్పి పడిపోయారనే వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. దీనిపై ఆయన సోదరుడు, నిర్మాత దయాకర్ రావు స్పష్టతనిచ్చారు. వాటిని నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. పవన్ కల్యాణ్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'హరిహర వీరమల్లు'. ఈ సినిమా జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం వరుస ఈవెంట్లు, ప్రెస్‌మీట్లు నిర్వహిస్తోంది. తాజాగా చెన్నై వేదికగా ప్రెస్‌మీట్‌ను నిర్వహించారు. దీని అనంతరం నిర్మాత ఎఎం రత్నం స్పృహ తప్పి పడిపోయారనే వార్తలు వైరల్ అయ్యాయి. తాజాగా దీనిపై దయాకర్ రావు స్పష్టతనిచ్చారు. "అన్నయ్య హెల్త్‌పై వస్తోన్న రూమర్లు నమ్మకండి. ఆయన పూర్తి ఆరోగ్యంగా ఉన్నారు. దయచేసి ఇలాంటి రూమర్లను ప్రచారం చేయకండి" అని పోస్ట్ పెట్టారు. ఇక 'హరిహర వీరమల్లు' విషయానికొస్తే.. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజాగా పవన్ తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేశారు. ఆయనకున్న బిజీ షెడ్యూల్ కారణంగా రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలవగా



ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తిచేశారని టీమ్ పేర్కొంది. క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించిన ఈ మూవీలో పవన్ పోరాట యోధుడిగా కనిపించనున్నారు. నిధి అగర్వాల్ కథానాయిక. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.




## 'మనం చాలా ఖాళీగా ఉన్నాం'



ఇన్స్టాలో నటి అవనత్‌కౌర్ ఫ్యాన్ పేజీలోని ఓ పోస్టును కోహ్లి లైక్ చేయడం సోషల్ మీడియాలో చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. దీనిపై విరాట్ క్లారిటీ ఇచ్చినప్పటికీ ఇంకా ఈ విషయం గురించి చర్చ సాగుతూనే ఉంది. ఇక కోహ్లి లైక్ కొట్టిన తర్వాత అవనీత్‌కు ఏకంగా 2 మిలియన్ల మంది ఫాలోవర్లు పెరిగారు. దీనిపై నటి రకుల్ ప్రీత్‌సింగ్ తాజాగా స్పందించారు. ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ.. 'మనం చాలా ఖాళీగా ఉన్నాం' అన్నారు. "ఇది చాలా బాధ కలిగించే విషయం. మనమంతా ఇంత ఖాళీగా ఉన్నామా! అతడి లైక్ ఆమెకు 2 మిలియన్ల మంది ఫాలోవర్లను పెంచింది. అతడు ఉద్దేశపూర్వకంగా లైక్ చేశాడా... పొరపాటున జరిగిందా? అనేది కూడా ఆలోచించలేదు. ఇది విచారకరం. దీనిపై ఆయన వివరణ కూడా ఇచ్చారు. సెలబ్రిటీలకు సంబంధించిన చిన్న చిన్న విషయాలను కూడా ప్రజలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేస్తున్నారు. నా దృష్టిలో ఇది అనవసరం" అని రకుల్ అన్నారు. నటి అవనీత్‌కౌర్ ఫ్యాన్ పేజీలోని పోస్టును లైక్ చేయడంపై విరాట్ గతంలో క్లారిటీ ఇచ్చారు. ఇన్‌స్టాలో ఫీడ్‌ను క్లియర్ చేస్తుండగా పొరపాటున లైక్ బటన్ ప్రెస్ అయిందని అన్నారు. దీనివెనక ఎలాంటి ఉద్దేశం లేదని స్పష్టతనిచ్చారు. దయచేసి అనవసర ఊహాగానాలు సృష్టించొద్దన్నారు. అయితే కోహ్లి లైక్ తర్వాత అవనీత్‌కు రెండు మిలియన్ల ఫాలోవర్స్ పెరిగారని.. ఆమెకు ప్రమోషన్స్ కూడా ఎక్కువ వస్తున్నట్టు బాలీవుడ్ మీడియాలో వార్తలు వచ్చాయి.

## నేనున్నానని నాకే తెలీదు



విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమాను రూపొందించనున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నటీనటుల ఎంపిక జరుగుతోంది. కొన్ని రోజులుగా ఈ సినిమాలో నటి రాధిక ఆప్టే నటించనున్నట్టు వార్తలు వస్తున్నాయి. తాజాగా దీనిపై ఆమె స్పష్టతనిచ్చారు. ఆ వార్తల్లో నిజం లేదన్నారు. తాను ఈ సినిమాలో భాగమైనట్టు తనకు కూడా తెలియదని సరదాగా చెప్పారు రాధికా ఆప్టే. ఇలాంటి ఊహాగానాలు ఆశ్చర్యం కలిగిస్తాయన్నారు. తనకు ఈ వార్తల గురించి తెలియదని చెప్పారు. ఇలాంటి ప్రచారాలు చాలా ఫన్నీగా అనిపిస్తాయన్నారు. ఇప్పటికే ఈ సినిమాలో నటి టబు అధికారికంగా భాగమయ్యారు. దర్శకుడిగా విజయాన్ని అందుకునేందుకు గత కొంతకాలంగా ఎదురుచూస్తున్నారు పూరి జగన్నాథ్. ఇటీవల ఆయన తెరకెక్కించిన 'లైగర్', 'డబుల్ ఇస్మార్ట్' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయాయి. 'లైగర్' ఎఫెక్ట్‌వల్ల విజయ్ దేవరకొండతో మొదలుపెట్టిన 'జనగణమన' ఆదిలోనే ఆగిపోయింది. దీంతో హిట్ అందుకోవడమే లక్ష్యంగా విజయ్ సేతుపతితో కొత్త ప్రాజెక్ట్ ప్రకటించారు పూరి జగన్నాథ్. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

## 28 రోజుల దూరంలో కన్నప్ప



మంచు విష్ణు ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప'. ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయికగా పరిచయం కానున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈమూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో విష్ణు ప్రచారం జోరు పెంచారు. తాజాగా ఎక్స్ వేదికగా కౌంట్‌డౌన్ పోస్ట్ పెట్టారు. "28 రోజులు మాత్రమే మిగిలిఉంది. నేడు చెన్నైలో 'కన్నప్ప'గర్జిస్తాడు. ఇప్పటివరకూ చూడని కొన్ని ఫుటేజీలు అక్కడ ప్రదర్శించనున్నాం. భక్తి, యాక్షన్, మీ హృదయాన్ని కదిలించే కథతో జూన్ 27న రానున్నాం" అని పోస్ట్ పెట్టారు. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో విష్ణు ప్రచారాలను ముమ్మరం చేశారు. ఇప్పటికే అమెరికాలో ప్రమోషన్ చేసిన ఆయన ఇప్పుడు ఇండియాలో వరుసగా ప్రచార కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ నెల ప్రారంభంలో న్యూజెర్సీ, డల్లాస్, లాస్‌ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేశారు. ఈ సినిమాలో కీలక సన్నివేశాలకు సంబంధించిన హార్డ్‌డ్రైవ్‌ను అనుమతి లేకుండా బయటకుతీసుకెళ్లడం సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీంతో విష్ణు పోస్టుకు నెటిజన్లు దీనిపై కామెంట్స్ పెడుతున్నారు. 'హార్డ్‌డ్రైవ్ దొరికిందా అన్నా?' అని అడుగుతున్నారు. మోహన్ బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి,రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయకుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో మూవీని తీర్చిదిద్దారు.

## ఒకే సినిమాకు రెండు రాష్ట్రాల్లో అవార్డులిస్తే బాగోదు: మురళీమోహన్

ఏపీలోనూ సినీ అవార్డులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని ప్రముఖ సినీనటుడు మురళీమోహన్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించే గద్దర్ అవార్డుల ప్రకటన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఒకే తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు అవార్డులు ఇవ్వడం బాగుండదన్నారు. దీనిపై రెండు ప్రభుత్వాలు ఒక అవగాహనకు రావాలని.. ఒక ఏడాది తెలంగాణ, మరో ఏడాది ఏపీ ప్రభుత్వాలు పురస్కారాలను ప్రకటించాలని సూచించారు. "తెలంగాణలో ఈ సినిమాకు.. ఆంధ్రాలో ఆ సినిమాకు అవార్డు ఇచ్చారనేది వివాదానికి దారితీస్తుంది. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలూ కావాలి. ఒక రాష్ట్రం ఎక్కువ..



మరో రాష్ట్రం తక్కువ కాదు. సినిమాకు సంబంధించి తెలుగు ప్రేక్షకులంతా ఒకటే. మన సినిమాలు ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శితమవుతున్నాయి. తెలుగు సినిమాలను మనకంటే ముందు అమెరికా వాళ్లు చూస్తున్నారు" అని మురళీమోహన్ అన్నారు.